వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 27 జూలై 2025

## వెంకన్నకు ప్రత్యేక పూజలు..



సుండుపల్లి, జూలై 26, ప్రభాతవార్త:
శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామికి శ్రావణమాసం మొదటి శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు అమృ నాయక్ తెలిపారు. మండలంలోని ముడుంపాడు గ్రామపంచాయతీ ఆరోగ్యపురంలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించామన్నారు. ఆలయం నిర్మించినప్పటి నుండి ప్రతి శనివారం పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని తలనీలాలను సమర్పిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా శనివారం ఉదయం నుండి భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలను అందజేయడం జరిగిందన్నారు. ఎవరైనా భక్తులు స్వామి వారి మొక్కుబడి తీర్చుకునేందుకు ఇక్కడికి వస్తే వారికి అన్ని ఏర్పాట్లను సమకూర్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఆలయ ప్రాంగణంలోని ఆంజనేయ స్వామికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించినట్లు తెలిపారు. మొక్కుబడులు ఉన్న భక్తులు టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారని అన్నారు.

## ప్రభుత్వ గ్రంథాలయం సొంత భవనం ఏర్పాటుకు వినతి



బద్వేలు, జూలై 26, ప్రభాతవార్త
బద్వేల్ పట్టణంలో ప్రభుత్వ గ్రంథాలయం కొరకు సొంత భవనం మంజూరు చేయించాలని కోరుతూ శనివారం మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త రితేష్ రెడ్డి లకు పలువురు మైనార్టీ నాయకులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వినతి పత్రం అందించిన వారు మాట్లాడుతూ పట్టణంలో ఎన్నో సంవత్సరాల నుంచి గ్రంథాలయం లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని గ్రంథాలయాలు విజ్ఞానానికి హేతువులని, కావున గ్రంథాలయం ఏర్పాటులో చొరవ చూపాలని కోరారు. ఈ మేరకు స్పందించిన రితీష్ రెడ్డి తగు విషయమై గోపవరం తహసిల్దారు త్రిభువన్ రెడ్డి తో ఫోన్లో మాట్లాడి. సమస్యను వీలైనంత త్వరగా పరిష్కారమయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్టేట్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్ మహబూబ్ బాషా బిగ్ బాస్, తెలుగుదేశం పట్టణ మైనారిటీ అధ్యక్షులు ఎస్ఎం భాష, బద్వేల్ పట్టణ అభివృద్ధి కమిటీ కార్యదర్శి సత్తార్, తదితరులు పాల్గొన్నారు.

# గండి క్షేత్రంలో ఘనంగా ప్రారంభమైన శ్రావణమాస ఉత్సవాలు

### భక్తాదులకు పలుచోట్ల అన్నదాన కార్యక్రమం... అంజన్న దర్శనం కోసం బారులు తీరిన భక్తులు





వేంపల్లి:జులై 26:(ప్రభాత వార్త)
రాయలసీమలో పేరు ప్రఖ్యాతి చెందిన గండి క్షేత్రంలో మొదటి శ్రావణ శనివారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున 5 గంటలకు ఆంజనేయస్వామి మూలవిరాట్ కు పలు రకాల పాలు పండ్లు తో ప్రధాన అర్చకులు కేసరి స్వామి, ఉప ప్రధాన అర్చకులు రాజా స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం దేవస్థానం సహాయ కమిషనర్ జె వెంకటసుబ్బయ్య, పాలకమండలి చైర్మన్ కావలి కృష్ణ తేజ, ఆధ్వర్యంలో గండి క్షేత్రానికి విచ్చేయు భక్తులకు ఆంజనేయ దర్శనం కోసం ప్రత్యేక ఉచిత క్యూలైన్లు ఏర్పాటు చేశారు. అదే విధంగా పలుచోట్ల అన్నదాన కార్యక్రమంలో భాగంగా భూమానంద ఆశ్రమం వద్ద, రామాలయం వద్ద, వీరన్న గట్టుపల్లె క్రాస్ కాసినాయన వద్ద ,శ్రీకృష్ణ ఆలయం దగ్గర అదే విధంగా రాయచోటి వైపు నుండి వచ్చే భక్తాదులకు దేవరగట్టుపల్లె దశరథ మహారాజు వద్ద అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు దాతలు తెలిపారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ ఉలసయ్య ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పలు స్టేషన్ల నుంచి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. అదేవిధంగా డాక్టర్ వాణి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. గండి క్షేత్రానికి విచ్చే భక్తులకు త్రాగునీరు అన్నదాన కార్యక్రమం తదితర కార్యక్రమాలకు ఉత్సవ కమిటీతో పాటు సేవా సమితి సభ్యులు భక్తులకు దగ్గర ఉండి ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా ఆంజనేయస్వామి దర్శన భాగ్యం కల్పించారు. ఏది ఏమైనప్పటికీ మొదటి శ్రావణ శనివారం జిల్లా నలుమూలల నుంచి భారీ ఎత్తున భక్తులు ఆంజనేయస్వామి దర్శనం కోసం తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ గండి దేవస్థాన చైర్మన్ కల్లూరు వెంకటస్వామి తో పాటు ఉత్సవ కమిటీ సభ్యులు సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## వైసిపి హయాంలో నియోజకవర్గ అభివృద్ధి శూన్యం

### టిడిపి జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రాజు



గాంధీనగర్లో సిసి రోడ్లకు భూమి పూజ చేస్తున్న జగన్మోహన్ రాజు,కూటమి నాయకులు

రాజంపేట, జూలై 26 ప్రభాతవార్త
ఐదేళ్ల వైకాపా హయాంలో నియోజకవర్గంలో అభివృద్ధి చేసింది శూన్యమని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు విమర్శించారు. రాజంపేట పట్టణంలో కూడా అభివృద్ధి పనులు ఏమాత్రం జరగలేదని పేర్కొన్నారు. శనివారం రాజంపేట పట్టణం మునిసిపాలిటీ పరిధిలోని 6 వ వార్డు లో, గాంధీ నగర్ లో 12 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి కూటమి నాయకులు బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడుతో కలిసి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో చంద్రబాబు హయాంలోనే ఎక్కువ అభివృద్ధి జరిగిందని . ప్రధానంగా గ్రామాలలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ ఇతర అభివృద్ధి పనులు చంద్రబాబు సీఎం గా ఉన్న సమయంలో వేల కోట్ల రూపాయలు మంజూరు చేసి అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు,రాజంపేట పట్టణ టిడిపి అధ్యక్షుడు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు, కౌన్సిలర్ బుజ్జమ్మ తెలుగుదేశం పార్టీ నాయకులు గంప శివ, గుణకళ్ళ చిన్నా పార్లమెంట్ కార్యదర్శి సుబ్రహ్మణ్యం నాయుడు,వార్డు ఇంచార్జ్ నాగమునాచారి, వినోద్ కుమార్, శంకరయ్య నాయుడు, పిచ్చయ్య నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి కేశవ, టైగర్ హుస్సేన్, కిషోర్ కుమార్, తేజ, రత్నం నాయుడు, యువ నాయకులు పరుశురాం నాయుడు, తేజాల ఆనంద్, నాగేంద్ర, పాండురాజు, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్మగ్లర్ అరెస్ట్ ఎర్రచందనం దుంగలు స్వాధీనం



స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం దుంగలు, నిందితునితో ఫారెస్ట్ అధికారులు

రాజంపేట, జూలై 26 ప్రభాతవార్త:
ఓబులవారిపల్లె మండలం గాదెల అటవీ ప్రాంతంలో ఫాస్ట్ అధికారులు దాడులు నిర్వహించి ఎర్రచందనం స్మగ్లర్, దుంగలను స్వాధీనం చేసుకున్నారు. మండల పరిధిలోని గాదెల అటవీ ప్రాంతంలో తమిళనాడు ప్రాంతానికి చెందిన ఎర్రచందనం దొంగను శుక్రవారం నాడు పట్టుకున్నట్లు రైల్వే కోడూరు ఫారెస్ట్ రేంజర్ శ్యాంసుందర్ తెలిపారు. అన్నమయ్య జిల్లా అటవీ అధికారి ఆదేశాల మేరకు రహస్య సమాచారంతో గాదెల సెక్షన్ అటవీ ప్రాంతంలో తనిఖీ చేస్తుండగా ఎస్జీ పాయింట్ బీట్ పరిధిలో ఊరగాయకొండ పరిధిలో ఎర్రచందనం తరలించేందుకు సిద్ధంగా కనిపించాయి. తమిళనాడు లోని తిరువన్నామల్లె జిల్లా కు చెందిన ఆనందన్ రాజ్ జయశంకర్ అనే ఎర్రచందనం స్మగ్లర్ ను అదుపులోకి తీసుకున్నారు. ఆ పరిసరాలలో ఉన్న ఎనిమిది ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకొని, 250 కేజీల బరువున్న 1. 22 లక్షలు విలువచేసే 23 స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ముద్దాయిని అరెస్ట్ చేసి కోర్టుకు ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఈ దాడులలో రైల్వే కోడూరు ఫారెస్ట్ రేంజర్ శ్యాంసుందర్ తో పాటు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు ఎంవి రమణ మహేష్ కుమార్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు జనార్ధన్,పీరయ్య, నాగేశ్వర నాయక్, దేవేంద్రరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి అరాచకాలను అడ్డుకుంటాం-ఎంపీ అవినాష్ రెడ్డి



దువ్వూరు, జూలై 26, ప్రభాతవార్త:
ఇటీవల కూటమి ప్రభుత్వం వైకాపా నాయకులు, కార్యకర్తలపై చేస్తున్న అరాచకాలను సమయం వచ్చినప్పుడు అడ్డుకుంటాం అని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డిలు అన్నారు.శనివారం మండల పరిధిలోని ఇడమడక గ్రామంలో ఇటీవల వీరబద్రకు చెందిన దాబాను అధికారులు కూల్చివేయడంతో ఆ దాబాను పరిశీలించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సంధర్బంగా వారు విలేకరులతో మాట్లాడుతూ పేద కుటుంబానికి చెందిన వీరబద్ర దాబాను నడుపుకుంటూ ఉంటే కేవలం వైకాపా సానుభూతి పరుడు అయినందున అధికారులు అధికార పార్టీ నాయకుల ఒత్తిడి మేరకు దాబాను కూల్చివేశారన్నారు. ఆ కుటుంబం ప్రస్తుతం ఆర్థిక పరిస్థితి సరిగా లేక సతమతమవుతుందని ఆ కుటుంబానికి వైకాపా అండగా ఉంటుందన్నారు. దాబా ఉన్న ప్రదేశం ఇరిగేషన్, నేషనల్ హైవేకు సంబంధించినది కాకపోయినట్లు నివేదిక వచ్చిందన్నారు. కేవలం అధికారులపై ఒత్తిడి తెచ్చి దాబాను కూల్చివేయడం సమంజసం కాదన్నారు. సమయం వచ్చినప్పుడు తగిన రీతిలో సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజా సేవ కంటే ప్రచారం ఎక్కువ అన్నారు. కేవలం 4వేల రూపాయల పింఛన్ పంపిణీ చేసేందుకు సీఎం వస్తున్నారని దానికి 2కోట్లు ఖర్చు పెట్టడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదన్నారు. సక్రమంగా పథకాలు అందడం లేదని ఇప్పటికే కూటమి ప్రభుత్వం 2లక్షల కోట్ల రూపాయలు అప్పు చేసిందని అయితే ఎటువంటి పథకాలు అమలు కావడం లేదన్నారు. లిక్కర్ స్కాం జగన్ హయాంలో జరగలేదని ఇప్పుడు జరుగుతుందన్నారు. ప్రతి గ్రామంలో బెల్టు షాపులు ఉన్నాయన్నారు. దాడులు, అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదని ప్రజల తరపున పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ సలహాదారులు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, జడ్పీటీసీ కృష్ణయ్య, ఎంపీటీసీ కానాల జయచంద్రా రెడ్డి, శ్రీకాంత్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

## నిన్ను టార్గెట్ చేయాల్సిన ఖర్మ లోకేష్ కి పట్టలేదు..!

### దాడులు చేసే సంస్కృతి వైసీపీ పార్టీదే... సినిమా డైలాగులు మానుకో సతీష్ రెడ్డి



పులివెందుల,జూలై 26, ప్రభాత వార్త:
వైకాపా నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం మానుకోవాలని, సతీష్ రెడ్డినీ టార్గెట్ చేయాల్సిన కర్మ మంత్రి నారా లోకేష్ కు లేదని, దాడులు చేసే సంస్కృతి వైకాపా పార్టీ దేనని, సతీష్ రెడ్డి సినిమా డైలాగులు చెప్పడం మానుకుంటే బాగుంటుందని పశ్చిమ రాయలసీమ జిల్లాల పట్టభద్రుల శాసన మండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అన్నారు. శనివారం మీడియా కు వీడియో ద్వారా కడపలో వైకాపా నాయకులు చేసిన విమర్శలపై భూమి రెడ్డి రాంగోపాల్ రెడ్డి ఘాటుగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సతీష్ రెడ్డి ప్రెస్ మీట్ నందు లోకేష్ నన్ను అంతం చేసేందుకు టార్గెట్ చేస్తున్నారని ప్రాణం పోయేటప్పుడు కూడా నా ముఖంలో నవ్వు మాత్రమే ఉండాలని విక్రమార్కుడి సినిమా డైలాగులు చెబుతున్నాడని లోకేష్ కు సతీష్ రెడ్డిని టార్గెట్ చేసేటువంటి కర్మ పట్టలేదని 2019లో పార్టీ వీడినప్పటి నుంచి కూడా ఇప్పటివరకు లోకేష్ దృష్టిలోనే సతీష్ రెడ్డి లేడన్నారు. దాడులకు ప్రతి దాడులు చేస్తామని చెప్పుతున్నారని అసలు దాడులు చేసే సంస్కృతి వైకాపా పార్టీని ఆయన అన్నారు. సతీష్ రెడ్డి జగన్ రెడ్డి మెప్పుకోసం పదేపదే టార్గెట్ చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ లను విమర్శిస్తూ మీడియా సమావేశాలు పెడుతున్నాడని గత 25 ఏళ్ల తెదేపాలో పనిచేస్తున్నప్పుడు నియోజకవర్గ ఇన్చార్జిగా ఏ రోజు కూడా వైయస్ఆర్ పైన గానీ జగన్ పైన గాని విమర్శలు చేసిన దాఖలాలే లేవన్నారు. సూపర్ సిక్స్ పథకాలు ఒకదాని వెంట ఒకటి అమలు చేస్తూ కుకింగ్ ప్రభుత్వం ముందుకు వెళ్తోంది అన్నారు. గత పాలనలో వివిధ సంక్షేమ పథకాల సంబంధించి బకాయిలు వేలకోట్లు పెండింగ్ లో పెట్టారని కుటుంబ ప్రభుత్వం వచ్చిన వెంటనే వాటిని చెల్లించడం జరిగిందన్నారు. ఇప్పటికైనా వైకాపా నాయకులు వాస్తవాలు మాట్లాడితే బాగుంటుందని లేకపోతే చరిత్రహీనులు అవుతారన్నారు. సతీష్ రెడ్డి ఏమైనా మాట్లాడుకోవచ్చని ఎవరు కూడా నేను టార్గెట్ చేసే పరిస్థితి లేదన్నారు. కుటుంబ ప్రభుత్వం పాలనలో ప్రజలు ప్రశాంతంగా స్వేచ్ఛాయుత జీవితాన్ని గడుపుతున్నారన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో జేబుదొంగ

### పట్టుకొని పోలీసులకు అప్పగించిన బాధితులు



మదనపల్లెక్రైమ్, జూలై 26 ప్రభాతవార్త.
ప్రభుత్వ ఆసుపత్రిలో రోగి వద్ద నుంచి డబ్బులు కాజేస్తుండగా బాధితులు పట్టుకొని పోలీసులు అప్పగించిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. డాక్టర్ వద్ద చూపించుకోవడానికి వచ్చిన రోగుల వద్ద జేబు దొంగలు మాటువేసి వాళ్ళ వెనకాలే ఉంటూ వారి జేబులను బ్లేడులతో కత్తిరించి డబ్బు దొంగలించుకు వెళుతున్నారు. దీని ద్వారా ఆసుపత్రిలో సెక్యూరిటీల వైఫల్యం బట్టబయలవుతోంది. ఆసుపత్రిలో ఓ జేబుదొంగ రోగి అటెండర్ వద్ద డబ్బులు కొట్టేసేందుకు విఫలయత్నం చేసి పట్టుపడ్డాడు. ఇందుకు సంబంధించి బాధితులు తెలిపిన వివరాలు ఎలా ఉన్నాయి. మదనపల్లె మండలం సిటిఎం చెందిన శంకర తన తల్లి చిన్నపాపమ్మ కు అనారోగ్యంగా ఉండడంతో ప్రభుత్వ ఆసుపత్రిలో చూపించేందుకు ఆస్పత్రి వచ్చాడు. పనిలో పనిగా బ్యాంకులో గోల్డ్ లోన్ కట్టేందుకు రూ. 70,000 వెంట తీసుకొచ్చుకొన్నాడు. అయితే 4వ శనివారం బ్యాంకుకు సెలవు కావడంతో, డబ్బు కట్టే వీలు లేక ప్యాంటు జేబులో పెట్టుకున్నాడు. తల్లికి వైద్యం చేయించేందుకు స్థానిక ప్రభుత్వాసుపత్రికి వెళ్లి క్యూలో నిలబడుకుని ఓపీ తీసుకునేందుకు వెళ్తుండగా ఇతని వెనకాలే నిమ్మనపల్లికి చెందిన గోవిందు మరో ఇద్దరు వెంబడించారు. ఈ క్రమంలో శంకర జేబును బ్లేడుతో కట్ చేసి డబ్బులను తీసుకున్నారు. గమనించిన తల్లి చినపాపమ్మ వారిని పట్టుకుంది. గోవిందు మినహా మిగతా ఇద్దరు పరారయ్యారు. దీంతో బాధితులు జేబుదొంగను పోలీసులకు అప్పగించారు. జేబు కట్ చేసే క్రమంలో కొన్ని నోట్లు కూడా తెగిపోయాయి. ఆసుపత్రిలో సెక్యూరిటీ ఉన్న ఇలాంటి సంఘటనలతో వారి వైఫల్యం పూర్తిగా బట్టబయలైంది. ఇప్పటికైనా ఆసుపత్రిలో సీసీ కెమెరాలను పటిష్టంగా ఏర్పాటు చేసి, సెక్యూరిటీ అప్రమత్తంగా వ్యవహరిస్తూ ఇలాంటి దొంగతనాలకు చెక్ పెట్టాలని రోగులు కోరుతున్నారు.

## బొప్పాయి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.

చిట్వేలి,జూలై 26, ప్రభాతవార్త:
బొప్పాయి రైతులకు మద్దతు ధర ప్రకటించి ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సిఐటియు, రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం అంబేద్కర్ విగ్రహం వద్ద సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్, ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు పందికాళ్ళ మణి బొప్పాయి రైతులతో కలిసి పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ అందరికీ ఆకలి తీర్చే రైతుకు న్యాయం చేసే బాధ్యత ప్రభుత్వానికి లేదా..?? అంటూ ప్రశ్నించారు. 16 వేలు టన్ను బొప్పాయి కి చెల్లిస్తామని తెలిపిన వ్యాపార మధ్యవర్తులు 13 వేలు కు తగ్గించడం బాధాకరమన్నారు. 26 వేల కనీసం మద్దతు ధరను బొప్పాయికి ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. బొప్పాయి మొలకలు సరిగ్గా లేక ప్రతి ఏడాది రైతులు పంట దిగుబడిలో తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. సమీక్షించవలసిన అధికారులు మిన్నుకున్నారని ధ్వజమెత్తారు. బొప్పాయి రైతులకు మద్దతుగా జూలై 28 సోమవారం రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తున్నామని ప్రతి రైతు పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రైతు నాయకులు ఆదినారాయణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పెంచలయ్య, తుంగ శివకృష్ణ కొండల సాయి బాబు, బాల సంతోష్ రెడ్డి, మన్నూరు విశ్వనాథరెడ్డి, తుంగ కోటేశ్వర చౌదరి, పురం రమణయ్య, సుబ్బరాయుడు, గిరిబాబు రాజు, రవిరాజు, ప్రేమ్ చంద్ మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



## పాఠశాల విధ్యార్థులకు ఉచితంగా దుస్తులు పంపిణీ

రాజుపాళెం, జూలై 26, ప్రభాతవార్త:
పోరుమామిళ్ల మండలంలోని చిత్తా శౌరి రెడ్డి మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్స్ ఇన్ నీడ్ సంస్థ సహకారంతో సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ గీత, తోమాస్ రెడ్డి, చిత్తా దంపతుల ఆధ్వర్యంలో వారి ప్రతినిధులు ఎల్.ప్రసాద్ రెడ్డి శనివారం నాడు రాజుపాళెం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలైన కొర్రపాడు, అరకటవేముల, పర్లపాడు, వెలవలి మరియు డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ గురుకుల ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న బాలబాలికలకు 892మందిని ఉచితంగా నూతన దుస్తులు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగ వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని పేద పిల్లలకు కొంత సహాయం అందించాలనే ఉద్దేశంతో ఈ దుస్తుల పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# పీలేరు నియోజకవర్గానికి 2వేల కోట్లతో త్రాగు,సాగునీరుకు త్వరలో శంకుస్థాపన



గుర్రంకొండ, జులై 26, ప్రభాతవార్త
నియోజకవర్గంలోని ఆరు మండలాలకు సుమారు రూ. 2వేల కోట్లతో త్రాగు, సాగునీరు పనులకు త్వరలో శంకుస్థాపన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో చేయిస్తామని ఎమ్మెల్యే నల్లారి కిషోర్కుమార్రెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో సింగిల్వెండ్ అధ్యక్షుని ప్రమాణస్వీకార కార్యక్రమంలోభాగంగా కార్యకర్తలు, నాయకులుతో సమావేశం నిర్వహించారు. తమ అభిమాన నేత అయిన నల్లారి కిషోర్కుమార్రెడ్డికి పెద్ద ఎత్తున బాణా సంచాపేల్చి అపూర్వ స్వాగతం పలికారు. ఈ సంధర్బంగా నాయకులు, కార్యకర్తలు, ప్రజలనుద్దేశించి ఎమ్మెల్యే కిషోర్కుమార్రెడ్డి మాట్లాడుతూ సింగిల్వెండ్ అధ్యక్ష పదవి ఎమ్ఎల్ఎన్ మూర్తిరావు అయితే ఆ పదవికి సమర్ధులని అందుకే ఆయనకు అధ్యక్ష భాధ్యతలు ఇవ్వడం జరిగిందని అన్నారు. యువకులు ఇంకా సర్పంచ్, ఎమ్పిటిసి, జెడ్పిటిసిలకు పోటీకి సమాయత్తం కావాలని యువతకు పిలుపునిచ్చారు. మండలంలోని సంగసముద్రంలో వాటర్ స్టోరేజికి 10 ఎకరాల భూమిని కేటాయించినట్లు చెప్పారు. ఆరు మండలాలకు సాగు, త్రాగునీరు ఎద్దడి లేకుండా చేయుటకు ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చించానని తెలిపారు. త్వరలో నియోజకవర్గంలో సిఎంగారితో ఈ నీటి పనులపై సభకూడా నిర్వహిస్తామని చెప్పారు. త్వరలో రైతు భరోసా నిధులు కూడా రైతుల అకౌంట్లలో జమ అవుతాయని ఇచ్చిన హామీలు తప్పకుండా అమలు చేయుటకు అన్ని విధాల సిఎం కృషి చేస్తున్నారని అందుకు కేంద్రం సహకరిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సమాచార హక్కు కమిషనర్ ఇంతియాజ్అహ్మద్, టిడిపి మండలాధ్యక్షులు నాయిని జగదీష్కుమార్, మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ నౌషాద్అలి, నాయకులు యన్. రెడ్డెప్పరెడ్డి, బయారెడ్డి, నాగరాజ, మహాత్మారెడ్డి, శ్రీనివాసులు, బాబ్జాన్, సుంకర శేకర, చంద్రబాబు, టమోటా మండి బాబ్జాన్, నాగరాజ, వెంకటరమన, ఈశ్వరయాదవ్, సుధాకర, రామకృష్ణ, రఘు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## చెట్లు పర్యావరణ ప్రగతికి మెట్లు..

వేంపల్లి: జూలై 26 (ప్రభాత వార్త):



స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా శనివారం రోజున ట్రిబుల్ ఐటీ జాతీయ సేవా సామాజిక సంస్థ 6 వ విభాగం నిర్వహణ అధికారి డా. డి కోనప్ప ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డైరెక్టర్ కుమారస్వామి గుప్తా ట్రిబుల్ ఐటీ లోని గ్రంధాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలే ఆధారమని ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు పచ్చదనం అత్యవసరమన్నారు. అదే విదంగా ప్రతి విద్యార్థి ట్రిబుల్ ఐటీ చేరిన మొదటి సంవత్సరమే ఒక్కొక్కరు ఒక్కొక్క మొక్క నాటాలని, నాటిన మొక్కకి విద్యాలయంలో ఉన్నంత వరకు నీరు పోసి పెంచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి డాక్టర్ పెనుకొండ రవికుమార్, విద్యాధికారి రమేష్ కైలాస్, క్యాంపస్ నిర్వహణ అధికారి పవన్ కుమార్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్య పరిష్కారం

కలికిరి, జులై 26, ప్రభాతవార్త:



పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ఆదేశాలతో పంచాయతీల్లోని గ్రామాల్లో మంచినీటి సమస్య పరిష్కరించినట్లు స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ తెలిపారు. పంచాయతీల్లోని గ్రామాల్లో ఇప్పటికే సమస్యలు గుర్తించి సుమారు రూ.40లక్షల వ్యయంతో రక్షిత మంచినీటి కొత్త బోర్లు ఏర్పాటు అదే కొత్త మోటారు ఏర్పాట్లు, పైపులైను ఏర్పాటు చేసి పంచాయతీలో మంచినీటి సమస్య పరిష్కరించడం జరిగిందన్నారు. పెద్ద ఎల్లంపల్లె గ్రామంలోని రక్షిత మంచినీటి బోరు ఏర్పాటు చేసి రూ.3.70లక్షల వ్యయంతో పైపులైను ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ పేర్కొన్నారు. శనివారం కడియవాండ్లపల్లెలో రక్షిత మంచినీటి బోరు మరమ్మతులు చేయించి సమస్యను పరిష్కరించడం జరిగింది. ఈ సమస్యలను ఎంపీడీవో భానుమూర్తిరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వేణుగోపాల్‌రెడ్డి పర్యవేక్షణలో సమస్యలు పరిష్కరిస్తున్నట్లు సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వి.గంగాదేవి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కలికిరిలో సుపరిపాలన తొలి అడుగు

కలికిరి, జులై 26, ప్రభాతవార్త:



కలికిరి మేజర్ పంచాయతీలో స్థానిక దివంగత సర్పంచ్ రెడ్డివారి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తనయుడు రెడ్డివారి యోగేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం విజయవంతమైంది. ఈ సందర్భంగా రెడ్డివారి యోగేశ్వర్‌రెడ్డి తెదేపా నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసి మేజర్ పంచాయతీలో ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన వాటిని కరపత్రాలలో ముద్రించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. శనివారం కలికిరి మేజర్ పంచాయతీలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున తెదేపా నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కలికిరి మండలం తెదేపా యువ నాయకులు బావాజీ, సుబ్రమణ్యం, సీనియర్ నాయకులు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మాసిటికల్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి



ప్రొద్దుటూరు అర్బన్, జూలై 26, ప్రభాతవార్త :

ప్రొద్దుటూరు నియోజకవర్గ పరిధిలోని పెద్ద శెట్టిపల్లెలోని ఫార్మాసిటికల్ కళాశాల యజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా రెగ్యులర్ ఫ్యాకల్టీని మెయింటైన్ చేయకుండా సీనియర్ విద్యార్థులచే జూనియర్ విద్యార్థులకు బోధన చెప్పించడం నీచమైన చర్యా అని ప్రొద్దుటూరు ఎమ్మార్వో గంగయ్యకు రాయలసీమ స్టూడెంట్ ఆర్గనైజేషన్ అధ్యక్ష కార్యదర్శులు జగన్, లింగమయ్య వినతిపత్రం ద్వారా తెలిపారు .ఎటువంటి ల్యాబ్ ఎక్విప్మెంట్ లేకుండా విద్యార్థులకు ఎటువంటి ల్యాబ్ సౌకర్యం కల్పించకుండా లెక్చరర్స్ కూడా అన్ క్వాలిఫైడ్ ఉన్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు, విద్యార్థులకు సరిపడు మరుగుదొడ్లు లేక ఒకటో రెండో ఉన్న అవి కూడా మెయింటెన్స్ లేక విద్యార్థులు కళాశాల బయటికి వచ్చే పరిస్థితి ఉందని వారన్నారు, కళాశాలలో సీటు వచ్చిన విద్యార్థుల దగ్గర యూనివర్సిటీ ఫీజు కంటే ఎక్కువ వసూలు చేస్తున్నారని, విద్యార్థులకు ఎగ్జామ్స్ జరిగే సందర్భంలో వారికి హాల్ టికెట్లు ఇవ్వకుండా అటెండెన్స్ షాటేజ్ ఫీజు ఇలా ఎన్నో రకరకాల ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారని వారన్నారు, ఈ కళాశాల ఆవరణంలో నర్సింగ్ కళాశాల ఫిజియోథెరపీ కళాశాలాలూ నడుపుతూ వాటిలో కూడా సరైన ఫ్యాకల్టీ లేకుండా విద్యార్థులకు సరిపడు ఎక్విప్మెంట్ లేకుండా కళాశాలలు ఏర్పాటు చేసుకొని విద్యార్థులకు సరైన బోధన అందించకుండా ధనార్జన ధ్యేయంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారని తక్షణమే ఈ కళాశాల యాజమాన్యంపై సంబంధిత అధికారులకు తెలియపరచి చర్యలు తీసుకోవాలని కోరారు.

## నీటిని విడుదల చేసిన తెదేపా నాయకులు

ఖాజీపేట, జూలై 26, ప్రభాతవార్త:



ఖాజీపేట మండల పరిధిలో కేసీ కెనాల్ ఒకటో నంబర్ కాలువకు కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మెన్ రెడ్యం రవీంద్రా రెడ్డి మరియు తెదేపా నాయకులు నీటిని విడుదల చేశారు. ఈ సంధర్భంగా కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మెన్ రెడ్యం రవీంద్రారెడ్డి మాట్లాడుతూ ఆయకట్టు రైతుల ప్రయోజనార్థం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశానుసారం ఖాజీపేట మండల పరిధిలోని కేసీ కెనాల్ ఒకటో నెంబర్ కాలువకు నీటిని విడుదల చేసి రైతులు పంటలు సాగు చేసుకోవాలని తెలిపారు. తేదేపా మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ రైతే రాజు అన్న నానుడిని నిజం చేస్తూ సంక్షేమం కోసం పనిచేస్తున్న ప్రభుత్వం తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం అని కొనిఆడారు. ఖాజీపేట తెదేపా సీనియర్ కార్యకర్త పల్లె గంగాధర్ మాట్లాడుతూ మండలంలోని చెరువులకు, కాలువలకు సకాలంలో నీటిని అందిస్తూ రైతు క్షేమం కోసం కృషి చేస్తూ పాడిపంటల సస్యశ్యామలం ద్వారా రైతులు, గ్రామాలు తద్వారా రాష్ట్రాభివృద్ధి జరగాలన్న తపనతో ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ సహకారంతో తాము కూడ ఈ కార్యక్రమంలో భాగమైనందుకు సంతోషంగా ఉందని ఆనందం వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మెన్ రెడ్యం రవీంద్రారెడ్డి, తెదేపా మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి, కేసీ కెనాల్ ప్రెసిడెంట్ నల్లకొంగు వెంకటేశ్వర్లురెడ్డి, ఖాజీపేట ఎంపీటీసీ దుగ్గిరెడ్డి, సిద్ధుగారి చంద్ర భాస్కర్ రెడ్డి, వైస్ చైర్మెన్ నంద్యాల సుబ్బయ్య యాదవ్, తెదేపా నాయకులు పల్లె గంగాధర్, పత్తూరు రిజ్వాన్ బాష, చెంద్రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రైల్ కింద పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

ముద్దనూరు. జూలై 26. ప్రభాతవార్త:

ముద్దనూరు కొండాపురం రైల్వే మార్గంలో మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని చెన్నారెడ్డి పల్లె గ్రామ సమీపంలో శనివారం తెల్లవారుజామున రైల్వే పట్టాలపై గుర్తుతెలియని వ్యక్తి రైలు కింద పడి మృతి చెందినట్లు ఎర్రగుంట్ల రైల్వే ఎస్సై సునీల్ కుమార్ రెడ్డి తెలిపారు. రైల్వే పోలీసుల వివరాల మేరకు మృతి చెందిన వ్యక్తి వయసు సుమారు 35 సంవత్సరాలు ఉంటుందని తెల్ల పాయింట్ ధరించి ఉన్నాడని ఎవరికైనా వివరాలు తెలిస్తే సమాచారం అందించాలని కోరారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రొద్దుటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఆగి ఉన్న లారీ నుంచి డీజిల్ చోరీ

ముద్దనూరు. జూలై 26. ప్రభాతవార్త:

మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని నాలుగు రోడ్ల కూడలి సమీపంలో ఉన్న ఓల్డ్ డిగ్రీ కాలేజ్ సమీపంలో జాతీయ రహదారి పక్కన ఆగి ఉన్న లారీ డీజిల్ ట్యాంకు పగలగొట్టి అందులోని సుమారు 480 లీటర్ల డీజిల్ ను గుర్తుతెలియని వ్యక్తులు శుక్రవారం రాత్రి దొంగలించినట్లు డ్రైవర్ మధుసూదన్ రెడ్డి తెలిపారు. శనివారం ఉదయం డ్రైవర్ లోడు తెచ్చేందుకు వచ్చి చూడగా అప్పటికే డీజిల్ ట్యాంకు పగలగొట్టి అందులోని డీజిల్ దొంగలించకపోయినట్లు గుర్తించి స్థానిక పోలీస్ స్టేషన్లో శనివారం ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. గతంలో కూడా మండల పరిధిలో ఇలా వరుస దొంగతనాలతో అటు వాహనదారులు, మండల ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నట్లు ప్రజలలో చర్చ నడుస్తుంది. ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్న వారిపై పోలీసులు ప్రత్యేకనిగా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న వంతెన



సిద్ధవటం జూలై 26 ప్రభాతవార్త

సిద్ధవటం బాకరాపేట రహదారి పోలీస్ బెటాలియన్ సమీపాన ఉన్న పెద్ద వంక పై నిర్మించిన వంతెన కూలిపోవడానికి సిద్ధంగా ఉంది ఏ రోజు ఏమి జరుగుతుందో అని వాహనదారులు ప్రయాణికుడు దినదిన గండంగా ఆ రహదారిన ప్రయాణిస్తున్నారు ఆ వంతెనకు ఇరువైపులా ప్రొటెక్షన్ లేకపోవడం మరింత ప్రమాదకరంగా ఉంది ఈ రహదారి గుండా బద్వేలి నెల్లూరు కావలి విజయవాడ ఒంగోలు అమరావతి తదితర ప్రాంతాలకు ప్రతి రోజు వందల సంఖ్యలో వాహనాలు వెళుతూ ఉంటాయి ఏరోజు ఏమి జరుగుతుందో అని ప్రయాణికులు వాహనదారులు అరచేతులు అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని ఈ రహదారి వెంట ప్రయాణిస్తున్నార పెద్దవంక పై నిర్మించిన లోకాజ్వే శిథిలావస్థకు చేరి కూలిపోవడానికి సిద్ధంగా ఉంది ఈ రహదారిపై ఉన్నతాధికారులు దృష్టి పెట్టక ఈ దుస్థితి ఏర్పడింది అని ప్రజలు వాపోతున్నారు 2001, సంవత్సరంలో భారీ వర్షాలకు పెద్దవంకకు వరదనీరు భారీగా చేరుకొని లోకాజ్వే దగ్గర ఉన్న రహదారి తెగిపోవడంతో రాకపోకలు స్తంభించాయి తర్వాత 2022 సంవత్సరంలో వరదల కారణంగా రెండోసారి రహదారి తెగిపోవడంతో రాకపోకలు స్తంభించిపోయినాయి వైసిపి ప్రభుత్వ పాలనలో తాత్కాలిక మరమ్మత్తు చేసి రాకపోకలు పునర్దించారు కనీసం ఈ వంతెనకు ప్రొటెక్షన్ లేకపోవడం ఆందోళన కలిగిస్తుంది జిల్లా వాసి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా పరిపాలన చేసిన భాకరాపేట, సిద్ధవటం రోడ్డు పెద్దవంక పై నూతన హై లెవెల్ వంతెన నిర్మిస్తారని మండలవాసులు ఎన్నో ఆశలు పెట్టుకున్న వారి ఆశలు ఫలించలేదు ప్రమాదాలు జరగకుండా పెద్దవంక పై ఉన్న వంతెన తొలగించి నూతన వంతెన నిర్మాణ పనులు చేపడితే ప్రమాదాలను అరికట్ట వచ్చని కూటమి ప్రభుత్వం చొరవ తీసుకొని వంతెన నిర్మాణ పనులు చేపట్టాలని వాహనదారులు మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## గుండెపోటుతో ఏపీఎస్పీ సీఐ కృష్ణ నాయక్ మృతి

మదనపల్లె క్రైమ్, జూలై 26 ప్రభాతవార్త.

ఏపీఎస్పీ 8వ బెటాలియన్ సిఐ కృష్ణ నాయక్ (58) శనివారం గుండెపోటుతో మృతి చెందాడు. తంబళ్లపల్లి మండలం కొటాలకు చెందిన కృష్ణానాయక్ మదనపల్లి రెడ్డీస్ కాలనీలో నివాసం ఉంటున్నారు. ఇతను చిత్తూరులోని ఏపీఎస్పీ 8వ బెటాలియన్ సీఐ గా పని చేస్తున్నాడు. గత నాలుగు రోజులుగా సెలవుల్లో ఉన్న సిఐ శనివారం ఉదయం బాత్రూంలో జారి కింద పడిపోయాడు. గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తీసుకురాగా అప్పటికే అతని మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. గుండెపోటు కారణంతోనే చనిపోయినట్లు వైద్యులు తెలిపారు. మృతుడికి భార్య సునీత, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

## జవహర్ నవోదయ ప్రవేశాలకు దరఖాస్తు ఆహ్వానం

ఎడ్యుకేషన్ జూలై 26 ప్రభాతవార్త :

జవహర్ నవోదయ విద్యాలయాల ఆరో తరగతి ప్రవేశం కాను 2025 ,2026 సంవత్సరములో 5వ తరగతి చదువుతున విద్యార్థులు నుండి ఆన్లైన్ దరఖాస్తులు కోరడమైనది. కావున ఉమ్మడి జిల్లాలు అన్నమయ్య మరియు వై.ఎస్. ఆర్, కడప, లోని అన్ని యాజమాన్యముల ఉప విద్యాశాఖాధికారులు, మండల విద్యాశాఖాధికారులు మరియు ప్రధానోపాధ్యాయులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని జవహర్ నవోదయ విద్యాలయాల యందు 6 వ తరగతి నందు ప్రవేశం కొరకు ఆన్లైన్ నందు దరఖాస్తు చేసుకోవలసినదిగా కోరడమైనది. దరఖాస్తు చేసుకొనుటకు చివరి తేదీ 29.07.2025. పూర్తి 2 www. navodaya.gov.in (or) https://navodaya.gov.in/nvs/nvs- అంతర్జాలం నందు పొందగలరని డాక్టర్. ఎస్. షంషుద్దీన్, జిల్లా విద్యాశాఖాధికారి, తెలియజేశారు.

## రోడ్డుపై పారుతున్న మురుగునీరు.

తొండూరు జూలై 26 ప్రభాతవార్త:



స్థానిక తొండూరు మండలం తొండూరు గ్రామంలో రోడ్డుపై మురుగునీరు పారుతుంది. కాలువలో చెత్త ప్లాస్టిక్ కవర్లు బాటిల్స్ ఇవన్నీ పేరుకుపోయి మురుగునీరు రోడ్డుపై పారుతున్నది పాదాచార్యులు అటువైపు వెళుతున్నప్పుడు దుర్గంధమును వెద చల్లుతున్నది. దీని ద్వారా దోమలు ఎక్కువై వాటి వలన విష జ్వరాలు వచ్చేఅవకాశం ఉంది. ఇప్పటికైనా పంచాయితీ అధికారులు స్పందించి హరితరాయబారులనుపంపి వాటిని శుభ్రం చేయవలెనని గ్రామ ప్రజలు కోరుచున్నారు.

## రూ. 45 లక్షలతో మరుగుదొడ్ల నిర్మాణం

పీలేరు జూలై 26 ప్రభాతవార్త:

స్థానిక ఆర్టీసీ బస్టాండ్ లో రూ.45 లక్షలతో అధునాతనంగా మరుగుదొడ్ల నిర్మాణం చేపడుతున్న డీఎం బి. నిర్మల తెలిపారు. శనివారం మరుగుదొడ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ స్థానిక బస్టాండ్ లో మరుగుదొడ్ల సమస్య తీవ్రంగా ఉందని, ప్రయాణీకుల సౌకర్యార్థం నూతనంగా మరుగుదొడ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. స్త్రీలకు ఆరు, పురుషులకు ఆరు మరుగుదొడ్లు తోపాటు పురుషులు మూత్ర విసర్జనకు 10. ఒక స్నానపు గది నిర్మించనున్నట్లు చెప్పారు. మూడు నెలల్లో నిర్మాణ పనులు పూర్తి చేసి వాడకంలోకి తీసుకురానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఏఈ సిద్ధనాగులు, బస్టేషన్ మేనేజర్ బాబునాయక్, లక్ష్మయ్య, ఆది పాల్గొన్నారు.



### షాది ఖానా నిర్మించుటకు

## వక్ఫ్ బోర్డు సాయం చేయాలి



ప్రొద్దుటూరు అర్బన్,జులై 26, ప్రభాత వార్త :

కడప జిల్లా చాపాడు మండలం ద్వారకా నగర్ నందు గల ఆస్థాన మహబూబ్ సుభాని ఆశ్రమము గౌరవ అధ్యక్షులు హజరత్ సమీపీర్ అబ్దుల్ హక్ షా ఖాదిరి చిష్టి శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు గౌరవ సభ్యులు బేపారి జాకీర్ అహ్మద్ ని మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను సత్కరించారు. ఈ సందర్భంగా కడప జిల్లా చాపాడు మండలం ద్వారకా నగర్ లో గల అల్ నూర్ మసీదుకు సంబంధించి ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వము ఇచ్చే మసీదు ఇమాము మరియు మోజనుల గౌరవ వేతనాల గురించి చర్చించారు. అలాగే మసీదుకు సంబంధించిన ఖాళీ స్థలంలో షాదీ ఖానా నిర్మించుటకు వక్ఫ్ బోర్డు ద్వారా సహాయ సహకారాలు గురించి చర్చించి మా అభ్యర్థనను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు గౌరవ సభ్యులు బేపారి జాకీర్ అహ్మద్ సానుకూలంగా స్పందించి ఈ యొక్క అభ్యర్థనను రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ దృష్టికి తీసుకువెళ్లి బోర్డు సమావేశం ప్రస్తావించుతానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో హజరత్ అబ్దుల్ హక్ ఖాద్రి శిష్య బృందం షేక్ అల్లా బకాష్, షేక్ అహ్మద్, షేక్ ఇబ్రహీం, షేక్ ఫయాజ్ మరియు తదితర మసీదు సభ్యులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు



ప్రొద్దుటూరు అర్బన్, జులై 26, ప్రభాత వార్త :

స్థానిక పాత బస్టాండ్ దగ్గర ఉన్న రిజిస్టర్ ఆఫీస్ పక్కన ఉన్న ఆంజనేయస్వామి దేవస్థానంలో ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి ఆరోగ్యం మరింత మెరుగై ప్రజాక్షేత్రంలోకి రావాలని శనివారం టిడిపి 7వ వార్డు ఇన్చార్జి, బిసి సంఘం రాష్ట్ర సెక్రెటరీ గుండ్లూరు వెంకటరమణ ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి గుడిలో పూజా కార్యక్రమాలు అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. శ్రావణ శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, చెన్నామరాజు పల్లె మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ రాజువారి వెంకటసుబ్బయ్య, నక్కలదిన్నె రమణారెడ్డి, కసిరెడ్డి సంజీవరెడ్డి, సుధాకర్ యాదవ్, దస్తగిరిరెడ్డి, అంజి పాల్గొన్నారు.

## వైసిపి పట్టణ ఉపాధ్యక్షులుగా గంజికుంట ఆంజనేయులు

ప్రొద్దుటూరు జూలై 26 ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణ వైసీపీ ఉపాధ్యక్షులుగా 41 వ వార్డుకు చెందిన వైసిపి నాయకులు గంజికుంట డీలర్ ఆంజనేయులు ను నియమించారు ఈ సందర్భంగా ఉపాధ్యక్షులుగా తనను నియమించిన స్థానిక మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డిని గంజికుంట డీలర్ ఆంజనేయులు కలిసి శాలువా కప్పి పూల మాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తనపై ఎంతో నమ్మకంతో నియమించిన ఉపాధ్యక్ష పదవితో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని గంజికుంట ఆంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో 39వ వార్డు కౌన్సిలర్ అనిల్ కుమార్ మరియు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## సుపరిపాలలో తొలి అడుగు కార్యక్రమం



ప్రొద్దుటూరు అర్బన్, జూలై 26 ప్రభాతవార్త :

ప్రొద్దుటూరు శాసనసభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, బచ్చల ప్రతాప్ ఆధ్వర్యంలో చెన్నమరాజు పల్లె సర్పంచ్ వెంకటసుబ్బయ్య సారథ్యంలో చెన్నమరాజు పల్లెలోని 228 బూత్ లో 80 ఇళ్లకు తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో రాజువారి బలరాముడు, మేకల వెంకటసుబ్బయ్య, పేరం గంగయ్య, బత్తల రాజా, బాల గురవయ్య, వెంకటేష్ మరియు ఇతర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ స్థలాలు ప్రయివేట్ వ్యక్తులకు ఇవ్వరాదు

పీలేరు జూలై 26 ప్రభాతవార్త :



ఏపీఎస్ఆర్టీసీ డిపో ఆవరణంలోని బస్టాండ్ ప్రాంతాల్లో ఖాళీ స్థలాలు ప్రయివేట్ వ్యక్తులకు ఇవ్వరాదని ఎన్ఎంయూ జిల్లా కార్యదర్శి పి.ఎస్.ఎం. రాజు అన్నారు. శనివారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్థానిక ఆర్టీసీ గ్యారేజీ వద్ద ఎర్ర బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రతిపాదనలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ స్థలాలు కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంయూ నాయకులు సి.వి. రమణ, ఆదినారాయణ, బి.ఆర్.బి. నాయక్, హరినాథ, మహేశ్వరి, హరి, రాధిక, రేణుక, మహేష్ పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

పీలేరు, జూలై 26 ప్రభాతవార్త:

సైబర్ నేరాలపై అవగాహన మరియు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ లోకేష్ అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శక్తి యాప్ టీమ్ ఆధ్వర్యంలో సైబర్ నేరలు, శక్తియాప్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకర్షణీయమైన బహుమతులు, లోన్లు అంటూ వచ్చే మేసేజ్లపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఓటీపీలు, పాస్వర్డ్లు ఎవ్వరికీ చెప్పరాదని తెలిపారు. ఎక్కడైనా సైబర్ నేరాలు జరిగితే వెంటనే 1930 నెంబర్కు కాల్ చేయాలన్నారు. తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శక్తి టీమ్ సభ్యులు దశరథ, సుధాకర్, శోభారాణి, ఇన్చార్జి ప్రిన్సిపాల్ శ్రీదేవి పాల్గొన్నారు.

## ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టు సమంజసమే

నిమ్మనపల్లి జూలై 26 ప్రభాతవార్త

మిథున్ రెడ్డి గారు పేద ప్రజల కోసం పోరాటం చేసి జైలు కి వెళ్ళలేదు దేశం లోనే అతి పెద్ద కుంభకోణం చెసి జైల్ కి వెళ్ళినారు.చిన్నా కిరాణా అంగడి నుండి అతిపెద్ద మాల్స్ లో డిజిటల్ పేమెంట్ అవుతుంటే కేవలం వైస్సార్సీపీ పార్టీ వైన్స్ లో కేవలం నగదు మాత్రామ్ తీసుకున్నారు . హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో మొత్తం డబ్బులు దాపెట్టి అవినీతికి పాల్పడ్డారు. కూటమి ప్రభుత్వం వద్ద ఖచ్చితమైన ఆధారాలు ఉన్నాయి కాబట్టే మిథున్ రెడ్డి గారిని అరెస్టు చేయడం జరిగింది అలాగే ఇది ప్రజాస్వామ్య ప్రభుత్వం కూటమి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం కాబట్టి వైఎస్ఆర్సిపి వాళ్ళు ఎక్కడ కూడా స్వచ్ఛందంగా సభలు అన్ని చేసుకోవడం జరుగుతా ఉంది గత ప్రభుత్వం లాగా అనుకుంటే ప్రతి ఒక్కరి పైన ఇప్పటికే ఎన్నో కేసులు నమోదు అయ్యేవి.

## గోదామును పరిశీలించిన అధికారులు



దువ్వూరు, జూలై 26, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కానగూడూరు గ్రామంలో 40లక్షల రూపాయలతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బహుళ ప్రయోజన సౌకర్య గోదామును ఎంపీడీఓ రామకృష్ణ, ఏఈ సుబ్రమణ్యంలు పరిశీలించారు. ఈ గోదాంను రైతులు తమ పంటలను నిల్వ చేసుకునేందుకు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం తరపున నిర్మించారన్నారు. గోదామును రైతులకు అనుగుణంగా నిర్మించారా లేదా ఇంకా ఎటువంటి సౌకర్యాలు కల్పించాలనే విశయంపై ప్రాథమిక వ్యవసాయ సంఘం కార్యదర్శి రామ్మోహన్‌తో కలిసి పరిశీలించారు. ఈ సంధర్భంగా గోదాము కు వెళ్లేందుకు రోడ్డు సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. ఈ మేరకు పై అధికారులకు నివేదిక పంపుతున్నట్లు అధికారులు తెలిపారు.

## గంగ ఉప కాలువలకు మరమ్మత్తులు



దువ్వూరు, జూలై 26, ప్రభాతవార్త:

చల్లబసాయి పల్లె వద్ద గల తెలుగుగంగ రిజర్వాయర్ వద్ద నుండి మండలంలోని ఉప కాలువలకు నీటిని సౌకర్యంగా మల్లించేందుకు మరమ్మత్తు పనులు చేపట్టారు. అందులో భాగంగా శనివారం మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణా రెడ్డి రిజర్వాయర్ సమీపంలో ఉన్న కంపచెట్లు అలాగే కాలువలో ఉన్న పూడికతీత పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో తెలుగుగంగ కాలువ కింద సాగయ్యే ప్రతి ఎకరాకు నీరు అందుబాటులోకి తెచ్చేందుకు స్థానిక ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ నిధులు కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఎస్సార్ రిజర్వాయర్‌లో ప్రస్తుతానికి నీరు వస్తున్నందున త్వరలో విడుదల చేసే అవకాశం ఉందని అందులో భాగంగానే ఎస్సార్ రిజర్వాయర్‌లో ప్రస్తుతానికి నీరు వస్తున్నందున త్వరలో విడుదల చేసే అవకాశం ఉందని అందులో భాగంగానే డిస్ట్రిబ్యూటరీ కాలువల్లో పూడిక తీత, జంగల్ క్లియరెన్స్ కాలువలకు ఇరువైపుల ఉన్న చెత్తను తొలగించే పనులు చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్టికర్ పోస్టర్లు విడుదల



పోరుమామిళ్ల రూరల్, జూలై 26ప్రభాతవార్త:

స్థానిక సిపిఎం ఆఫీసు నందుఆవరణలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం మా ఇంటికి స్మార్ట్ మీటర్లు వద్దు కరెంటు చార్జీలు తగ్గించాలి అంటూ స్మార్ట్ మీటర్లు స్టిక్కర్లు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పోరుమామిళ్ల మండల కార్యదర్శి ఎన్ భైరవ ప్రసాద్ మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లుఆదానికి వరం రాష్ట్రప్రజలకు శాపంగా జరిగిందన్నారు. 2019లో జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు, గృహ అవసరాలకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు వాగ్దానం చేసి మాట నిలబెట్టుకోలేదన్నారు. ఈసందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు షేక్. గౌసియాభేగం మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో రాష్ట్రంలో టిడిపి, బిజెపి, జనసేన ఎన్డీఏ కూటమి తిరిగి అధికారులకు వచ్చాక, 2024 2025 "సెకి విద్యుత్తు ఒప్పందాలు" ఆదానే కంపెనీలతో, భవిష్యత్తు 25 సంవత్సరాలకు యూనిట్ విద్యుత్తు7 రూపాయలకు పెంచుకొని విక్రయించేందుకు ఒప్పందం చేసుకొని 1 లక్ష, 50 వేల కోట్ల రూపాయలు ప్రజలపై భారాలు వేసి, ప్రజలు నిలువు దోపిడీ చేయడానికి ఆదానికి లైసెన్సు ఇచ్చారని ఇందులోనూ ఆదాని కూటమి నాయకుల మధ్య కిట్ ప్రోకో అవినీతి జరిగిందని ఆరోపించారు. 27 ఆదివారం పోరుమామిళ్ల పంచాయితీ ఆఫీస్ ముందు రియుఆర్టీసీ బస్టాండ్ ముందు మా ఇంటికి స్మార్ట్ మీటర్లు వద్దు కరెంటు చార్జీలు తగ్గించాలంటూ సంతకాల సేకరణ ఉందని ప్రజలు పెద్ద ఎత్తులో ఈ స్మార్ట్ మీటర్లు వ్యతిరేకంగా మాకు వద్దు అంటూ సంతకాల సేకరణకు నడుం బిగించి పట్టణంలోని మండలంలోని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని లో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పోరుమామిళ్ల మండల కమిటీ సభ్యులు బీబి శ్రీనివాసులు లూర్దుమేరి, ఓబులమ్మ రఫాయిల్ రవి, ఖాజా, వెంకటమ్మ పాల్గొన్నారు.

## కార్యవర్గ సభ్యులుగా వెంకట రాములు..

వేంపల్లి: జులై 26 (ప్రభాత వార్త):




భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కడప జిల్లా మహాసభలు బద్వేల్ పట్టణంలో 22వ తేదీ నుంచి 24వ తేదీ వరకు మూడు రోజులపాటు జరిగాయి ఈ మహాసభలో సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శిగా పనిచేస్తున్న వెంకట రాములు ను జిల్లా కార్యవర్గ సభ్యుడిగా, ఏరియా సహాయ కార్యదర్శులుగా పనిచేస్తున్న బ్రహ్మం, అంజనప్ప లను అదేవిధంగా తొండూరు మండలం నాయకులు ఈశ్వరయ్యను జిల్లా కౌన్సిల్ సభ్యులుగాను ఎన్నుకోవడం జరిగింది ఎన్నికైన జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటరాములు మాట్లాడుతూ కార్యవర్గం మరింత బాధ్యత పెంచిందని పార్టీ అభివృద్ధి కోసం ప్రజా సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తన ఎన్నికకు సహకరించిన జిల్లా పార్టీ నాయకత్వానికి రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

WANTED

ITI Electrical : Bc-D (W) for the post of SKILLED CONTRACT Worker on Outsourcing basis at 132/33 KV Substation Rayachoty, Contact: M/s S.N Construction 38/172-3-124,Pratap Co-op Colony, Buddayapalli, Kadapa.Cell: 9642769189

WANTED

ITI Electrical : Oc (W) for the post of SKILLED CONTRACT Worker on Outsourcing basis at 132/33 KV Substation Duvvur, Contact: M/s S.N Construction 38/172-3-124,Pratap Co-op Colony, Buddayapalli, Kadapa.Cell: 9642769189

# పార్టీకోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి అవకాశం కల్పిస్తా : నల్లారి

పీలేరు జూలై 26 ప్రభాతవార్త :

పీలేరు నియోజవర్గం సహకార సంఘాలకు ఎట్టకేలకు ఏడాది కాలం తర్వాత ఎన్నికల నగారా మోగింది. ఆశావాదులు ఎప్పటినుంచో వేచి చూసిన తరుణం రానే వచ్చింది. అదృష్టం కొందరినే వరించింది. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఈ మేరకు నియోజవర్గ మండలాల్లో సహకార కేంద్రాల పరిధిలో ఎవరెవరిని చైర్మన్‌లు, డైరెక్టర్ లను నియమించాలో ఒకటికి రెండుసార్లు స్థానిక నేతలతో చర్చించి ఒక నిర్ణయానికి వచ్చారు. ఈ మేరకు వడపోత కార్యక్రమం అనంతరం పూర్తి నివేదికను ప్రభుత్వానికి అందజేశారు. అక్కడి నుండి చైర్మన్ లు, డైరెక్టర్లు అధికారిక జాబితా రావడంతో ఈ క్రమంలో కంభం వారి పల్లి, గుట్టం కొండ, వాల్మీకిపురం మండలాల పరిధిలో సహకార సంఘాలకు చైర్మన్‌లు, డైరెక్టర్లుగా ఒకే రోజులో కంభం వారి పల్లె, గుట్టం కొండ, వాల్మీకి పురం ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, సంబంధిత అధికారుల సమక్షం లో చైర్మన్లు డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సహకార సంఘం చైర్మన్‌లు, డైరెక్టర్లు సంబంధిత ప్రజలు, రైతులతో మమేకమై అందరికి అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందించాలని సుచించారు. పార్టీ కోసం అహర్నిశలు కష్ట పడి మా కుటుంబానికి అండగా నిలబడి ఆదరించి తన గెలుపుకు కృషి చేసిన అందరికి అవకాశం కల్పిస్తానని భరోసా కల్పించారు. పీలేరు, కలికిరి, కలకడ మండలాలకు చైర్మన్లు డైరెక్టర్లుగా త్వరలో ప్రకటిస్తామని అన్నారు. చైర్మన్ లు మాట్లాడుతూ తమ పరిధిలోని సహకార సంఘాల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. నియోజవర్గ ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా సహకార సంఘాల బలోపేతానికి కృషి చేస్తామన్నారు కంభం వారి పల్లి సహకార సంఘం చైర్మన్, నల్లపురెడ్డి సురేష్ రెడ్డి,డైరెక్టర్లుగా మఠంపల్లి కి చెందిన దూరే నారాయణ, వెంకటరమణ, గుట్టంకొండ మండలం నుండి చైర్మన్‌గా ఎం.ఎల్.ఎన్ మూర్తి రావు (స్వామి), డైరెక్టర్లు గా గుర్రంకొండ కు చెందిన సాలార్ సాబ్, అమిలే పల్లికి చెందిన సత్య నారాయణ రెడ్డి, వాల్మీకిపురం మండలం నుండి చైర్మన్ గా సాకి రేవుపల్లె కు చెందిన కె. కృష్ణారెడ్డి, డైరెక్టర్లు గా చింతపర్తి పంచాయతీ పుల్లెట్ చెరువుపల్లె కు చెందిన లంకె పల్లె మధు, వాల్మీపురానికి చెందిన మొహిద్దీన్ అలీ ఖాన్ (చాను)గా ఎన్నికైన వీరు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, కూటమి శ్రేణులు కార్యకర్తలు నల్లారి అభిమానులు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాల్ని విజయవంతంచేశారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి

## పిటిఐల పనివేళల్లో స్పష్టత కోసం వినతి

సిద్ధవటం జూలై 26 ప్రభాతవార్త



రాష్ట్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలల్లో సమగ్ర శిక్ష కింద పనిచేస్తున్న డ్రాయింగ్, క్రాఫ్ట్, పిఈ టి, మరికొన్ని విభాగాల పార్ట్ టైం ఉపాధ్యాయుల పని వేళల్లో గందరగోళ పరిస్థితి నెల కొందని, స్పష్టత ఇస్తూ ఎస్పీడి, విద్యా శాఖ కమిషనర్ నుంచి ఉత్తర్వులు వచ్చేలా కృషి చేయాలని పిటిఐల సంఘం 138/2017 రాష్ట్ర కోశాధికారి బద్వేలి చిన్న వెంకటయ్య STU రాష్ట్ర అధ్యక్షులు సాయిశ్రీనివాస్ ను, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాధ రెడ్డి ని కోరారు. విజయవాడలోని ఎస్టియు కార్యాలయంలో శనివారం చిన్న వెంకటయ్య వారిని కలసి పిటిఐల సమస్యలను వివరించారు. పనివేళలు, ఫేషియల్ హాజరుపై త్వరితగతినా ఉత్తర్వులు ఇచ్చేలా కృషి చేయాలని వారికి వినతి పత్రం సమర్పించారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

మదనపల్లె క్రైమ్, జూలై 26 ప్రభాతవార్త.



రౌడీషీటర్లు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మదనపల్లి డిఎస్పి మహేంద్ర హెచ్చరించారు. శనివారం మదనపల్లి పట్టణ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా సబ్ డివిజన్ పరిధిలోని రౌడీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. ఎవరైనా చట్టాన్ని అతిక్రమించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారికి కఠిన చర్యలు తప్పవన న్నారు. జీవితంలో తెలుసు తెలియకో చేసిన పొరపాట్ల వల్ల కేసులు నమోదయి రౌడీ షీటర్లుగా పోలీసు రికార్డుల్లో నమోదు అయ్యారనే విషయాన్ని గుర్తించుకొని మెలగాలున్నారు. సమాజంలో సత్ప్రవర్తన కలిగినప్పుడే మీ కుటుంబాలకు కూడా విలువ ఉంటుందనన్నారు. అనంతరం ప్రతి ఒక్కరి షీట్లను తనిఖీ చేసి వారి కేసులను పరిశీలించి వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. సత్ప్రవర్తన రాని పక్షంలో తీసుకునే చర్యల గురించి వారికి వివరించారు. కార్యక్రమంలో డివిజన్ సిఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తికి గాయాలు

ముద్దనూరు. జూలై 26. ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఉమ్మారెడ్డి పల్లె సర్కిల్ సమీపంలో బడుగు వారి పల్లి గ్రామానికి చెందిన ప్రసాద్, బొందలకుంట గ్రామ సచివాలయం లో విద్యుత్ లైన్మెన్‌గా విధులు నిర్వహిస్తూ విద్యుత్ సమస్యపై ఫోన్ కాల్ రావడంతో శుక్రవారం అర్ధరాత్రి ముద్దనూరు వైపు నుంచి బొందలకుంట వైపు వెళుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొన్న ఘటనలో తలభాగంలో బలమైన గాయాలు అయినట్లు స్థానికులు పేర్కొన్నారు. స్థానికులు108 వాహనానికి సమాచారం అందించగాసిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రుని ప్రొద్దుటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి అక్కడ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కొరకు పొద్దుటూరు పట్టణంలోని సురక్ష వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.

## బొప్పాయి రైతులను నడ్డి విరుస్తున్న దళారులు

పెనగలూరు జూలై 26 ప్రభాతవార్త



రైతులను నడ్డి విరిస్తున్న దళారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి లేనిపక్షంలో రైతు సంఘం ఆధ్వర్యంలో న్యాయం జరిగేంతవరకు పోరాటాలు చేస్తామని అన్నమయ్య జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి వంగవల్లి రంగారెడ్డి డిమాండ్ చేశారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలో రైతు సంఘం రైల్వేకోడూరు నియోజకవర్గ కార్యదర్శి జయరామయ్య ఆధ్వర్యంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగవల్లి రంగారెడ్డి బొప్పాయి తోటలను పరిశీలన చేసి రైతులతో ముఖాముఖి మాట్లాడడం జరిగినది. ఈ కార్యక్రమానికి సిపిఐ రైల్వే కోడూరు నియోజవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య. సిపిఐ పెనగలూరు మండల కార్యదర్శి గానిగి పెంట ఆదినారాయణ హాజరుకావడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో దళారుల వల్ల బొప్పాయి రైతులు భారీగా నష్టపోతున్నారని, ఒక్క టన్ను రూ.16 వేలు ఉన్న ధరను ఒక్కసారిగా 12 వేలకు తగ్గించేశారు. ధరలు మరింత తగ్గే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. పండిన పంటను నిల్వ చేసుకునే కోల్డ్ స్టోరేజిలు లేవు పంట కాపుకు వస్తే కోయక తప్పదు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం రైతుకు గిట్టుబాటు ధరలు లభించే విధంగా ధరల నియంత్రణ చేయాలి అన్నారు. దళారులు, వ్యాపారులు కుమ్మక్కు కావడం వల్ల ఒక్కసారిగా ధరలు తగ్గించారు అందువలన ప్రభుత్వం వెంటనే దళారులపై చర్యలు తీసుకుని బొప్పాయి దరలు తగ్గకుండా రైతులకు అన్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పెనగలూరు మండల సహాయ కార్యదర్శి ని.లక్ష్మీనారాయణ. శంకరయ్య రైతులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాల సమస్యలను పరిష్కరించాలని

ఎడ్యుకేషన్ జూలై 26 ప్రభాతవార్త :

రాయలసీమ వ్యాప్తంగా ఉన్న జూనియర్ కళాశాల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్దామని ప్రగతిశీల విద్యార్థి యువజన సమైక్య (పిఎస్వైఎఫ్) రాష్ట్ర కన్వీనర్ ఓబులేష్ పిలుపునిచ్చారు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యాశాఖ అధికారులు కార్పొరేట్ ప్రైవేట్ కళాశాలలు పై నిఘా ఉంచాలని అలాగే కర్నూలు తిరుపతి కడప అనంతపురం సత్యసాయి చిత్తూర్ నంద్యాల అన్నమయ్య జిల్లాల లోని ప్రైవేట్ కార్పొరేట్ ఒకేషనల్ కళాశాలల యాజమాన్యాలు అపార్ట్మెంట్లలో కమర్షియల్ కాంప్లెక్స్ లలో అనుమతి లేని బిల్డింగ్లలో కళాశాలలు ఏర్పాటు చేసి హాస్టల్స్ బిల్డింగ్ ఏర్పాటు చేసి నిర్వహించడం జరుగుతోంది వీటి పైన కూడా నిఘా ఉంచి ప్రతి జిల్లాల ఆర్ఐఓలు, డివిఈవోలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ,ఎయిడెడ్ కళాశాల లోని పోస్టులను,లెక్చరర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు ఈ కార్యక్రమంలో ..ప్రగతిశీల విద్యార్థి యువజన సమైక్య (పిఎస్వైఎఫ్) రాష్ట్ర కన్వీనర్ ఓబులేష్ కత్తి,తెలుగు రాష్ట్ర విద్యార్థి సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇండ్ల జయరాజ్,రాయలసీమ విద్యార్థి అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బండెల ఓబులేసు లతోపాటు విద్యార్థి యువజన నాయకులు బయన్న, ప్రవీణ్,రాజు తదితరులు పాల్గొన్నారు..

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి

మదనపల్లి క్రైమ్ జూలై 26 ప్రభాతవార్త.



కార్మికులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ మధుసూదన్ తెలిపారు. శనివారం మదనపల్లె వ్యవసాయ మార్కెట్లో కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మధుసూదన్ మాట్లాడుతూ మత్తుకు బానిస కావడం వల్ల ఆ కుటుంబాలు చిన్నాభిన్నం కావడంతో పాటు ఆరోగ్యం కూడా పాడవుతుందన్నారు. మత్తుకు బానిసమ్ కావడం వల్ల కలిగే నష్టాలను తెలుసుకొని ఆ దారిలో వెళ్లకుండా జాగ్రత్తపడాలన్నారు. అనంతరం జిల్లా ఆసుపత్రిలోని డి అడిక్షన్ సెంటర్ ను సందర్శించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ సూపరింటెండెంట్ జోగేంద్ర, మానసిక వైద్య నిపుణురాలు రాధిక,ఎక్సైజ్ సీఐ భీమ లింగ, ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ గంగిరెడ్డి, మార్కెట్ యార్డ్ కమిటీ సెక్రటరీ జగదీష్, లేబర్ యూనియన్ ప్రెసిడెంట్ ఎస్సే మస్తాన్, ఎస్సై జబీవుల్లా పాల్గొన్నారు.

## రాజ్యాధికారంతోనే బీసీల అభ్యున్నతి..

కడప కార్పొరేషన్ జూలై 26 ప్రభాతవార్త:



రాష్ట్రంలో ప్రతి కులానికి రాజకీయ ప్రాధాన్యత కల్పించడం, బీసీలకు రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంగా వేదిక పని చేస్తుందని విశ్వ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పావులూరి హనుమంతరావు, నాయీ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు ఇంటూరి బాబ్జి నంద, కుమ్మర శాలివాహన రాష్ట్ర నాయకులు గొల్లపల్లి లలిత్ ప్రజాపతి లు స్పష్టం చేశారు. కడపలోని బీసీ భవనంలో శనివారం బీసీ కులాల వేదిక ఆధ్వర్యంలో బీసీ కులాల రాయలసీమ జిల్లాల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని పార్టీలు బీసీలకు అన్ని విధాల అన్యాయం చేస్తున్నాయని, ప్రతి పార్టీ ఎన్నికలకు ముందు బీసీ కులాలకు వరాలు ఇవ్వటం ఎన్నికల్లో గెలిచిన తరువాత మరిచిపోవటం పరిపాటి అయ్యిందని, ఇక నుంచి ఓట్లు మావి సీట్లు కూడా మావే అనే నినాదంతో బీసీ కులాల వేదిక పని చేస్తుందన్నారు. బీసీలలో ఇప్పటివరకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం లేని కులాలను అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల కోసం ప్రయత్నిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సమావేశాలు నిర్వహించి, అందరి సమష్టి అభిప్రాయాలతో విధానాలు రూపొందించి లక్ష మందితో రాష్ట్ర రాజధానిలో బహిరంగ సభ ఏర్పాటుచేసి ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తామన్నారు. సమావేశంలో సంచార జాతుల రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి మనోజ్ కుమార్, నూర్ బాషా పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ బాదుల్లా, దాసరి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సుబ్బయ్య, బీసీ చైతన్య సమితి అధ్యక్షులు బీసీ రమణ, యాదవ సంఘం నాయకులు ఓబులేసు యాదవ్, రాష్ట్ర రజక నాయకులు బద్వేల్ గురుమూర్తి, బోయ రాష్ట్ర నాయకులు డాక్టర్ మల్లెల భాస్కర్, తొగట వీర క్షత్రియ రాష్ట్ర నాయకులు మల్లికార్జున, సగర రాష్ట్ర నాయకులు రామచందర్ పాల్గొన్నారు.

## మాజీ మంత్రిని కలిసిన జడ్పీటీసీ

రామసముద్రం జూలై 26 ప్రభాతవార్త



తిరుపతి లోని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ని శనివారం వారి స్వగృహం నందు కలిసిన అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు మండలం జడ్పీటీసీ సి హెచ్ రామచంద్రారెడ్డి సతీమణి ఉమారెడ్డి సి హెచ్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ అక్రమ మద్యం కేసు నుంచి ఎంపి మిథున్ రెడ్డి నిర్దోషిగా బయటకు రావాలని ఆ ఏడు కొండల వెంకటేశ్వర స్వామివారిని దర్శనం చేసుకుని స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. కూటమి ప్రభుత్వం పెద్దిరెడ్డి కుటుంబంపై రాజకీయ కుట్రతో తప్పుడు కేసులుపెట్టి ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. సంక్షేమ పథకాలను గాలికి వదిలి వైసీపీ నాయకులపై అక్రమ కేసులు పెట్టి కక్షసాధింపు చర్యలు చేపట్టడం తగదన్నారు.

## శ్రావణ మాసం సందర్భంగా భక్తుల సందడి.

రామపురం జూలై 26 ప్రభాతవార్త



శ్రావణమాసం సందర్భంగా చిట్లూరు గ్రామం లోని ప్రసన్నాంజనేయ స్వామి గుడి వద్ద అలాగే పాలన్న గారి పల్లె సమీపంలో ఉన్న అభయ హస్త ఆంజనేయస్వామి గుడి వద్ద భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు అర్చకులు పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను పంచి పెట్టారు.ఈ కార్యక్రమంలో మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. బాలల గారి పల్లెకు చెందిన వాసు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు.

## నెలాఖరు వరకు వృద్దులకు ఇంటివద్దకే రేషన్

సిఎస్ డిటి ఫిరోజ్‌ఖాన్

మదనపల్లె, జూలై 26 ప్రభాతవార్త :



ఈనెలాఖారు వరకు వృద్దులు, దివ్యాంగులకు ఇంటివద్దకే రేషన్ పంపిణీ చేయడం జరుగుతుందని సిఎస్ డిటీ ఫిరోజ్‌ఖాన్ తెలిపారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ 65ఏళ్ళు పైబడిన వృద్దులకు గతనెల తరహాలోనే ఈనెలలో కూడా పిడిఎస్ రేషన్ ఇండ్లవద్దకే పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ మేరకు చౌకదుకాణ డీలర్లకు సమావేశం నిర్వహించి ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. రేషన్‌కార్డులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న ఈకేవైసి కూడా పూర్తి చేయాలన్నారు. బినామి డీలర్లను ప్రోత్సహించే అవకాశం లేదన్నారు. నిత్యవసర సరుకులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పంపిణీ చేయాలన్నారు. నిర్ణయిత సమయంలో షాపులు తెరచి సకాలంలో రేషన్ పంపిణీ చేయాలన్నారు. వందశాతం వృద్దులకు, వికలాంగులకు ఇంటివద్దకే రేషన్ పంపిణీ అయ్యేలా చౌకదుకాణ డీలర్లకు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. రేషన్ పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరిగినా కఠిన చర్యలు ఉంటాయన్నారు.

## బంగారు కుటుంబాలపై దృష్టి

రామసముద్రం జూలై 26 ప్రభాతవార్త



ప్రభుత్వాదేశాల మేరకు బంగారు కుటుంబాలు సర్వే కార్యక్రమం కొనసాగుతుందని పంచాయతీ కార్యదర్శి మునిస్వామి నాయక్ తెలిపారు. శనివారం మండలం కేంద్రంలోని గ్రామ సచివాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. మునిస్వామి నాయక్ మాట్లాడుతూ నిరుపేద వర్గాలకు చెందిన కుటుంబాలను గుర్తించి వారికి ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఏపీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వివరించారు. ఈ సమావేశంలో పంచాయతీ సెక్రటరీ మునిస్వామినాయక్, సచివాలయ కార్యదర్శి లత, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆర్టీసీ బస్ స్టాప్ సౌకర్యం కల్పించాలి

పీలేరు జూలై 26 ప్రభాతవార్త:


నిరసన తెలుపుతున్న విద్యార్థి నాయకులు

పీలేరు చిత్తూరు రోడ్డు మార్గంలోని ఎంజెఆర్ కళాశాల వద్ద ఆర్టిసి బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మాధవ్ కుమార్, పట్టణ కార్యదర్శి వినోద్ నాయుడు డిమాండ్ చేశారు శనివారం ఆర్టిసి డిపో మేనేజర్ కు బస్ స్టాప్ సౌకర్యం కల్పించాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు వినతి పత్రం అందజేసి అనంతరం డిపో మేనేజర్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్టీసీ బస్సులు ఆపాలని గతంలో అనేకమార్లు ఆర్టీసీ సిబ్బందికి డ్రైవర్లకు తెలియజేసిన వారు విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ బస్సులు ఆపడం లేదని ఆరోపించారు పై విషయంపై డ్రైవర్ను అడిగితే విద్యార్థులపై దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు ఇప్పటికైనా ఆర్టీసీ డిఎం కళాశాల వద్ద ఆర్టీసీ బస్ స్టాప్ సౌకర్యం విద్యార్థులకు కల్పించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున విద్యార్థులను కలుపుకొని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జాతీయ రహదారిని దిగ్బంధనం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు సురేష్, జగదీష్ రెడ్డి, వేళాయిదం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జీతాల చెల్లింపులో జాప్యమెందుకు ?

డిఈఓ కార్యాలయం వద్ద ధర్నాలో యుటిఎఫ్ నిలదీత.

ఎడ్యుకేషన్ జూలై 26 ప్రభాతవార్త :



బదిలీ పొందిన ఉపాధ్యాయుల జీతాల చెల్లింపులో జాప్యమెందుకని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి. లక్ష్మి రాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. శనివారం కడపలోని డీఈఓ కార్యాలయం వద్ద జిల్లా శాఖ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ మాసంలో విద్యాశాఖ నిర్వహించిన ఉపాధ్యాయ బదిలీలలో బదిలీ పొందిన ఉపాధ్యాయులలో చాలామందికి జీతాలు చెల్లించ లేదన్నారు. రెండు మాసాలుగా జీతాలు లేక బదిలీ పొందిన ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. క్యాడర్ స్ట్రెంత్ సమస్యను పరిష్కరించి జీతాలను చెల్లించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని వారు ఆరోపించారు. తక్షణం ఉపాధ్యాయులను బోధనేతర కార్యక్రమాలలో భాగస్వాములను చేయడాన్ని మానుకొని బోధనకే పరిమితం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే తక్షణం క్యాడర్ స్ట్రెంత్ సమస్యను పరిష్కరించి, బదిలీ పొందిన ఉపాధ్యాయులకు పొజిషన్ ఐడీలను క్రియేట్ చేసి తక్షణం జీతాల చెల్లింపులకు చర్యలు చేపట్టాలన్నారు. బదిలీ పొందిన ఉపాధ్యాయులందరినీ రిలీవ్ చేయాలని, అవసరమైన చోట్ల విద్యా వాలంటీర్లను నియమించాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళనను తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు.

## కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు

వైకాపా ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్

మదనపల్లె, జూలై 26 ప్రభాతవార్త :


కార్యకర్తలతో నిస్సార్‌అహ్మద్

వై.ఎస్.ఆర్‌కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలు పట్టుకొమ్మలాంటివారని నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ తెలిపారు. శనివారం పార్టీకి దూరంగా ఉన్న క్రియాశీలక నాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2029లో వైకాపా అధికారంలోకి రావాలంటే ప్రతి కార్యకర్త చిత్తశుద్దితో పనిచేయాలన్నారు. మళ్ళీ వైకాపా అధికారంలోకి రావడం ఖాయమని జగన్ 2.0లో కార్యకర్తలకే అగ్రస్థానం ఉంటుందన్నారు. పార్టీకి దూరంగా ఉండకుండా క్రియాశీలకంగా పనిచేయాలని మీకు అండగా అధిష్టానం ఉంటుందన్నారు. బాబు ష్యూరిటి, మోసం గ్యారింటి వైసిపి అధిష్టానం సూచించిన చంద్రబాబు మ్యానిపెస్టులను గ్రామ గ్రామానికి తీసుకెళ్ళి ప్రజలకు వివరించాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు ఫక్రూ, షేక్‌మన్సూర్, నారాయణరెడ్డి, నగేష్‌రెడ్డి, సత్తార్,జైనూసాహెబ్, సాధిక్, శంకర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, రెడ్డి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు సన్మానం

మదనపల్లె, జూలై 26 ప్రభాతవార్త :


సన్మానిస్తున్న దృశ్యం

తిరుపతి ప్రత్యేక న్యాయస్థానం స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, మదనపల్లెకు చెందిన సీనియర్ న్యాయవాది అలుగూరి అమరనారాయణను శనివారం ఘనంగా సన్మానించారు. తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు ఆధ్వర్యంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను శాలువతో సత్కరించి సన్మానించారు. ఎర్రచందనం అక్రమ రవాణా కేసుకు సంబంధించి విచారణ చేపట్టే తిరుపతి ప్రత్యేక న్యాయస్థానానికి స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా మదనపల్లెకు చెందిన అమర్‌నారాయణను ప్రభుత్వం నియమించిన విషయం తెలిసిందే. ఈ సన్మాన కార్యక్రమంలో టిడిపి పార్లమెంటరీ జనరల్ సెక్రటరీ దొరస్వామినాయుడు, తెలుగుయువత నాయకులు మహబూబ్‌కాన్, బండి అమర, వరప్రసాద్, దినేష్, బిజెపి యువ నాయకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి మిథున్‌రెడ్డిని విడుదల చేయాలి

రాష్ట్ర ఎస్‌టి సెల్ ప్రధాన కార్యదర్శి మల్లికార్జున

మదనపల్లె, జూలై 26 ప్రభాతవార్త :



రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డిని విడుదల చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్‌టి సెల్ ప్రధాన కార్యదర్శి మల్లికార్జున తెలిపారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడతూ లిక్కర్‌స్కామ్ కేసులో అక్రమంగా ఎంపి మిథున్‌రెడ్డిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. రాజకీయకక్షతో పెద్దిరెడ్డి కుటుంబాన్ని ఎదుర్కోలేక కూటమి ప్రభుత్వం ఎంపిపైన కేసులు నమోదు చేసి రిమాండ్‌కు పంపడం జరిగిందన్నారు. వైకాపా నాయకులపైన కేసులు పెడుతున్న కూటమి ప్రభుత్వంకు రోజులు దగ్గర పడుతున్నాయన్నారు. వైకాపా అధికారంలోకి రాగానే వడ్డీతో సహా కూటమి నాయకులకు చెల్లించడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజాపాలన పక్కనపెట్టి రాజకీయ కక్షలే ప్రధానధ్యేయంగా ఉంటోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రభుత్వం మోసం చేస్తొందన్నారు. సూపర్‌సిక్స్ పేరుతో అన్ని వర్గాల వారిని మోసం చేసిందన్నారు.

## అజాతశత్రువుపై కేసు బనాయించడం మంచిది కాదు

పీలేరు జూలై 26 ప్రభాతవార్త :



పీలేరు మాజీ శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి పై పీలేరు పోలీసులు కేసు లు బనాయించడం సభాబు కాదని ఎస్సీ సెల్ వైకాపా రాష్ట్ర కార్యదర్శి హరి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ కేసులు కట్టడం మంచి పద్ధతి కాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు పార్లమెంట్ సభ్యులు మిథున్ రెడ్డి ని అరెస్టు చేయడంతో నాయకులు అంబేద్కర్ కు పూలమాలలు వేసి అర్జీలు సమర్పించడం నేరం గా భావించి కేసుల పెట్టడం మంచిది కాదని ఆయన హితవు పలికారు. వైకాపా నాయకులు భయపడే ప్రసక్తి లేదని ఎస్టిడి హరి అన్నారు.

## రోడ్డు సేఫ్టీపై అవగాహన

కురబలకోట జులై 26 ప్రభాతవార్త



రోడ్డుప్రమాదాల నివారణకు మరియు వాహనదారుల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించేందుకు ముదివేడు PS పరిదిలో NH-340 విశ్వం కాలేజ్ జంక్షన్ వద్ద ప్రత్యేక రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమాన్ని చేశారు. ఈ కార్యక్రమానికి మదనపల్లి డీఎస్పీ మహేంద్ర హాజరై, వాహనదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతను వివరించారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ వంటి చిన్న విషయాలు కూడా ప్రాణాలను రక్షిస్తాయి. మద్యం సేవించి వాహనం నడపడం, అతివేగం ప్రమాదాలకు కారణమవుతాయి. ప్రతి ఒక్కరూ చట్టాలను గౌరవించి బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. డీఎస్పీ మహేంద్ర మాట్లాడుతూ, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు మదనపల్లి సబ్ డివిజన్ పరిధిలో మరిన్ని ప్రాంతాల్లో కొనసాగించనున్నట్లు తెలిపారు.

## కొనసాగుతున్న అన్నదానం

ప్రొద్దుటూరు, జులై 25 ప్రభాతవార్త



ప్రొద్దుటూరు టిడిపి బీసీ నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం మరియు పౌర్ణమి రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా శనివారం స్థానిక మైదుకూరు రోడ్డు లోని అన్వర్ హాలు సమీపంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని చల్లా రాజగోపాల్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా 1000 మందికి పైగా ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలందరికీ ఆకలి తీర్చడమే ధ్యేయంగా పెట్టుకున్నామన్నారు. ప్రతి శనివారం పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద మైదుకూరు రోడ్డులోని అన్వర్ థియేటర్ వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్, రిటైర్డ్ ఎఇ రామసుబ్బన్న యాదవ్, నాయి బ్రాహ్మణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బలపనూరు శ్రీనివాసులు, టైలర్ ప్రసాద్, మూరబోయిన శ్రీనివాసులు యాదవ్, చింతల రాఘవేంద్ర యాదవ్, బంగి శివప్రసాద్, కర్ణ యాదవ్, రామయ్య గౌడ్, నల్లం రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సేవలు సద్వినియోగం చేసుకోవాలి

పీలేరు జూలై 26 ప్రభాతవార్త :


సూచనలు తెలుపుతున్న డాక్టర్ శ్రీగిరీష

హైరిస్క్ గర్భవతులు ఆరోగ్యకర శిశువుకు జన్మ ఇవ్వడం కోసం ప్రభుత్వం అందించే ఉచిత మాతాశిశు సంరక్షణ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తలుపుల పి.హెచ్.సి వైద్యాధికారిణి శ్రీగిరీష తెలిపారు. వ్యాధి నిరోధక టీకా కార్యక్రమ తనిఖీలో భాగంగా శనివారం తలుపుల పి.హెచ్.సి ప్రధాన వైద్యాధికారిణి పీలేరు పట్టణ సప్తగిరిలో గర్భిణీలకు "రక్త హీనత అనర్థాలు" అనే అంశంపై అవగాహన కల్పించారు. గర్భిణీలు ఎదుర్కొనే అనారోగ్య సమస్యల్లో రక్తహీనత ఒకటని, డాక్టర్ సూచించిన విధంగా తాజా ఆకు కూరలు, కాయగూరలు, పండ్లు, పాలు, వాటి ఉత్పత్తులు, గుడ్లు, మాంసం, బెల్లంతో పాటు రోజుకో ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు క్రమం తప్పక తినాలన్నారు. అలా జాగ్రత్తలు తీసుకున్నప్పుడే గర్భవతులు నిండైన ఆరోగ్యంతో ఉంటూ ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మ ఇవ్వడం సాధ్యమవుతుందని డాక్టర్ శ్రీగిరీష గర్భిణీలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెచ్ఇఓ కొండయ్య, ఏఎన్ఎంలు లక్ష్మీ, అరుణ, సిహెచ్ఓ సౌజన్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జ్వరాలు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలి

కెవిపల్లి జూలై 26 ప్రభాతవార్త:


రికార్డులు పరిశీలిస్తున్న డీఎంవో

ప్రజల్లో జ్వరాలవ్యక్తి జరగకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ ఆర్.సి. రెడ్డి తెలిపారు. శనివారం ఆయన కె.వి. పల్లి మండలం, గ్యారంపల్లిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా మలేరియా అధికారి మలేరియా వ్యాధి మందుల వివరాలు, రికార్డులు, సీజనల్ వ్యాధుల స్థితిగతుల గురించి వైద్యులు, వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. జ్వర పీడితుల సంఖ్య అధికంగా ఉన్నచోట దోమల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జ్వరాలతో బాధపడే రోగులకు మలేరియా, డెంగీ వంటి రోగాలకు రక్త పరీక్షలు నిర్వహించాలని సూచించారు. అలాగే సాయంకాల సమయంలోనూ ఆరోగ్య కేంద్రంలో ఓపి నిర్వహించి, రోగులకు తగిన వైద్య సేవలు అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ హరి, ఫార్మసిస్ట్ గంగాధర, ల్యాబ్ టెక్నీషియన్ అమర్, హెచ్.ఎస్ శ్యామల, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పేదరికాన్ని నిర్మూలించేందుకే బంగారు కుటుంబాలు ఎంపిక

కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి

మదనపల్లె, జులై 26 ప్రభాతవార్త :

పేదరికం నిర్మూలించేందుకు బంగారు కుటుంబాలను(పి4) గుర్తిస్తున్నట్లు కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి తెలిపారు. పీ4 కార్యక్రమం ద్వారా బంగారు కుటుంబాలు, మార్గదర్శకాలను గుర్తించేలా శనివారం కురవంక గ్రామ పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి స్పెషల్ ఆఫీసర్, మండల సర్వేయర్ సుబ్రమణ్యం పాల్గొన్నారు. సమావేశంలో సర్పంచ్ పసుపులేటి చలపతి మాట్లాడుతూ గ్రామ పంచాయితీలో బంగారు కుటుంబాలు ఎన్ని ఉన్నాయి. ఎంతమంది అర్హత కలిగి ఉన్నారో గుర్తించాలన్నారు. గుర్తించిన కుటుంబాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. బంగారుకుటుంబం మార్గదర్శి పీ4 కార్యక్రమాన్ని కురవంక గ్రామ పంచాయితీఆలో సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎక్కడ పేదరికం ఉండకూడదన్న లక్ష్యంతో నిరుపేద కుటుంబాలను దత్తత తీసుకునే వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయాలని నిర్ణయం తీసుకొన్నట్లు చెప్పారు. ఆగస్టు 15నాటికి బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేవారు ముందుకు వస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో పంచాయితీ కార్యదర్శి మణికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ పసుపులేటి చలపతి

# ప్లాస్టిక్ నిషేధానికి ప్రతి ఒక్కరూ సంకల్పించండి





ప్రొద్దుటూరు జూలై 26 ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పట్టణాన్ని ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు సమాజ హితం ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ నిషేధానికి సంకల్పించాలని ప్రొద్దుటూరు నియోజ కవర్గ స్పెషల్ ఆఫీసర్ మరియు డిప్యూటీ సీఈవో సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు శనివారం సాయంత్రం స్థానిక మున్సిపల్ సమావేశ భవనంలో ప్లాస్టిక్ నిషేధం పై ప్లాస్టిక్ అమ్మక వ్యాపార యజమానులతో నిర్వహించిన అవగాహన సమా వేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్లాస్టిక్ వాడ కం వల్ల వచ్చే అనర్థాలను నష్టాలను ఆయన వ్యాపారులకు అవగాహన కల్పిం చారు ప్లాస్టిక్ నిషేధం ఉండే పట్టణాలు ఏరకంగా అభివృద్ధి చెందాయో చెందుతున్నాయో ఆయన వివరించారు ప్రొద్దుటూరుకు అతి సమీపంలో ఉన్న తాడిపత్రి పట్టణం ప్లాస్టిక్ నిషేధం వల్ల పట్టణ సుందరీ కరణ మురుగునీటి కాలువల పారిశుద్ధ్య వ్యవస్థ మెరుగుపడి ఎంతో అత్యంత సుందరంగా పట్టణం ఉందనడంలో ఒక సందేహం లేదన్నారు అలాంటి తాడిపత్రి లాగా ప్రొద్దు టూరు పట్టణాన్ని ఎందుకు చేసుకోకూడదన్నారు. అలాగే ఐక్యరాజ్యసమితి గతంలోనే ప్లాస్టిక్ ఎంత భయంకరమైన వస్తువు ప్రతి దేశం ప్లాస్టిక్ నిషేధానికి ముందుకు రావాలని పిలుపునిచ్చిన సంగతిని ఆయన గుర్తు చేశారు ఐక్యరాజ్య సమితి ఇచ్చిన పిలుపుమేరకు కొన్ని అంతర్జాతీయ నగరాలు పాటించడంతో ఆ ర్థికంగానూ పర్యాటక విభాగంలోనూ ఎంతో అభివృద్ధి చెంది ప్రపంచానికి చాటి చెప్పాయన్నారు. అందుకే ప్రొద్దుటూరు పట్టణంలో ప్లాస్టిక్ నిషేధానికి రాబో యే మూడు నెలల్లో పూర్తిగా ఫలితాలను సాధించాలన్న బలమైన సంకల్పం పెట్టుకోవాలని ఆయన వ్యాపారులకు సూచించారు ప్రభుత్వ నిబంధనల మే రకు 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగిన క్యారీ బ్యాగులను మైక్రాన్ తో ఏం లేదురా స్వామి ఏం లేకుండా వాడుకుంటున్న ప్లాస్టిక్ గ్లాసులను తప్పు లను మరియు ఇతర ఉత్పత్తులను నిషేధిస్తే సమాజానికి ఎంతో మేలు చేసిన వారమవుతామని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ రవి చంద్రారెడ్డి మాట్లా డుతూ నష్టం చేకూరే అవకాశం ఉందని కానీ సమాజానికి మంచి జరిగే క్రమం లో వాటిని అధిగమించే ప్రయత్నం లో ప్రత్యామ్నాయాన్ని ఎంచుకోవాలని సూచించారు ఇప్పటికిప్పుడు ప్లాస్టిక్ అమ్మకాలు నిలిపివేయాలని అనడం సా ధ్యం కాదని రాబోవు మూడు నెలల కాలంలో పట్టణంలో ప్లాస్టిక్ నిషేధిత వస్తువులు పూర్తిగా కనుమరుగయ్యే దిశగా అడుగులు వేయాలని ఆయన కోరా రు. మనమంతా సంకల్పిస్తే సాధ్యం కానిది లేదని కాబట్టి ప్రజలు వ్యాపారులు ఉద్యోగులు విద్యార్థులు అన్ని రంగాల వారు ప్లాస్టిక్ నిషేధానికి సహకరించి ప్లాస్టిక్ నిషేధిత పట్టణంగా ప్రొద్దుటూరు ను తీర్చిదిద్దాలని ఆయన కోరారు. ఈ క్రమంలో మున్సిపల్ అధికారులు దాడులు చేసి అపరాధ రుసుమును వసూలు చేయాలన్న ఉద్దేశం మాది కాదన్నారు. ప్రొద్దుటూరు ప్లాస్టిక్ వ్యా పారులకు స్వయం సంకల్పం కలిగితేనే ఇది సాధ్యమవుతుందని తెలిపారు. మెప్మా అధికారులు మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లు బ్యాగులకు ప్రత్యామ్నాయంగా డ్వాక్రా గ్రూపులకు చెందిన మహిళలు క్లాత్ బ్యాగులు తయారు చేస్తున్నారని వ్యాపారులకు ఎవరికి ఎంత అవసరమని తమ దృష్టికి తెస్తే తయారుచేసి మీకు పంపేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ముం దుగా ప్లాస్టిక్ బ్యాగుల నిషేధం వల్ల ఎదురయ్యే సమస్యలను వ్యాపారులు అధి కారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో పట్టణంలోని మున్సిపల్ ఉ పాధ్యాయులు వ్యాపార ప్ర ముఖులు వంకధార వీరభద్రయ్య సివి సురేష్ మరి యు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రత్నాచల అంజన్నకు శ్రావణమాస విశేష పూజలు..



పులివెందుల, జూలై 26, ప్రభాత వార్త:

పులివెందుల నియోజకవర్గ పరిధిలోని వే ముల మండలం కణం కింద కొట్టాల గ్రామ సమీపంలోని కదిరి ఘాట్ నందు వెలసిన ఆంజనేయ స్వామి ఆలయంలో మొదటి శ్రా వణమాస శనివారాన్ని పురస్కరించుకొని స్వామివారికి ఘనంగా పూజలు నిర్వహించా రు. పులివెందుల సాయిబాబా ఆలయ ప్రధా న అర్చకులు మురళీ ధర్ శర్మ నేతృత్వంలో స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, ఆకు పూజలు, ప్రత్యేక అలంకరణ కార్యక్రమాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలను అత్యంత శాస్త్రయు నిర్వహించారు. గత కొన్ని సంవత్సరాలుగా నిరాదరణకు గురైన ఈ ఆలయంలో మళ్లీ పూజలు శ్రావ ణమాసంలో ప్రారంభం కావడం విశేషమని కణం కింద కొట్టాలపల్లి గ్రామ స్తులు హర్షం వ్యక్తం చేశారు. కణం కింద కొట్టాల గ్రామ సర్పంచ్ పాలెం రంగ నాథ్, శ్రీనివాసులు, రాజశేఖర్, హిందూ ఐక్యవేదిక అధ్యక్షులు కొప్పల శ్రీనివా సరెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ అల్లం రంగనాయకులు, హిందూ సంఘ నేత సిహెచ్ శ్రీనివాసులు, జర్నలిస్టు మల్లికార్జున, యు సి ఐ ఎల్ ఉద్యోగి పాలెం డిసిల్వా రాజ్ కుమార్, గురుడు మరింత మంది భక్తులు ముందుకు వచ్చి స్వామివారి పూజా కార్యక్రమాలు తిరిగి ప్రారంభమయ్యేందుకు కృషి చేశారు. మొదటి శనివారం శ్రావణమాస శనివారాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రాం గణాన్ని పులివెందుల పట్టణంలోని కే వెలమవారిపల్లె భజన బృందం సభ్యు లు గంగయ్య నేతృత్వంలో ప్రత్యేకంగా హాజరై భజన కార్యక్రమాలు నిర్వహిం చారు. అలాగే పలువురు మహిళలు అన్నప్రసాద తయారీ కార్యక్రమాల్లో చు రుగ్గా పాల్గొన్నారు. కణం కింద కొట్టాల పల్లె గ్రామ సర్పంచ్ , గ్రామస్తులు ఐక్యంగా తరలివచ్చి ఈ కార్యక్రమాల్లో పాల్గొనడం విశేషం. పులివెందుల హిం దూ సంఘ నాయకులు ఆధ్యాత్మికవేత్త సిహెచ్ శ్రీనివాసులు, హిందూ ఐక్య వేదిక అధ్యక్షులు కొప్పల శ్రీనివాసులు రెడ్డి, పార్లపల్లి రోడ్ లోని శ్రీ సాయి బాబా ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు ఆయిల్ మిల్ శ్రీరామ్ తదితరుల తోపాటు బ్రాహ్మణ పల్లె ప్రసాద్ రెడ్డి, ఇప్పట్ల మధుసూదన్ రెడ్డి, సోము ,రమేష్, అరటికాయల వ్యాపారి శ్రీనివాసులు పెద్ద సంఖ్యలో భక్తులు పా ల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ శ్రీనివాసులు, కొప్పల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో గుడి ఆవరణలో అన్నప్రసాద తయారీ కార్యక్రమం వితరణ కా ర్యక్రమాన్ని నిర్వహించారు. పులివెందుల చుట్టుపక్కల గ్రామానికి చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తరించారు.

## కార్గిల్ అమరవీరులకు జోహార్లు.



కడప జులై 26 ప్రభాతవార్త

స్థానిక కే ఎల్ ఎం మహిళా ఇంజనీరింగ్ కళాశాల లో నేడు "కార్గిల్ విజయ్ దివస్" ఘనంగా జరిగింది. జాతీయ పతాకాన్ని చేతబట్టి "అమరవీరులకు జో హార్లు" అంటూ విద్యార్థినులు నినదించారు. 26 ఏండ్ల క్రితం పాకిస్తాన్ పై సాధించిన విజయాన్ని గుర్తు చేసుకున్నారు. మన భారత సైన్యం ధైర్యం, త్యాగ నిరతిని శ్లాఘించారు. శత్రు సైన్యం పైన చూపిన అసమాన పోరాట పటిమ మనందరికీ స్ఫూర్తి దాయకం అని ప్రిన్సిపాల్ డా.ఎం వి రత్నమ్మ తెలిపారు. అందరూ దేశ భక్తి కలిగి ఉండాలని కోరారు. NSS ప్రోగ్రాం ఆఫీసర్ వి.ఆర్ జాన్ దేవానంద్ కార్గిల్ యుద్ధం గురించి క్లుప్తంగా వివరించారు. తరువాత దేశం కోసం అశువులు బాసిన సైనికుల కోసం 2 నిమిషాలు మౌనం పాటిం చారు. ఆ తర్వాత జాతీయ గీతం ఆలపించడంతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమం జరపడం పట్ల కరస్పాండెంట్ రాజేశ్వరి, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కే.చంద్ర ఓబుల్ రెడ్డి అభినందించారు. ఈ లాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థి నులకు దేశ భక్తి పెంపొందుతుందని పేర్కొన్నారు.

## జడ్జిమెంట్స్ అప్‌లోడ్ విషయమై నివేదిక ఇవ్వాలి

(అన్ని హై కోర్టులకు సుప్రీం కోర్టు ఆదేశాలు)

బద్వేలు లీగల్, జూలై 26 ప్రభాతవార్త :

వ్యాజ్యముల తీర్పులు, ప్రకటనలు, వాటి అప్‌లోడ్ చేసిన తేదీలకు సం బంధించి నివేదికలను భారత అత్యున్నత న్యాయస్థానానికి అందజేయాలని దేశంలోని అన్ని హై కోర్టులను సుప్రీం కోర్టు ఆదేశించింది. ఇదివరలో జారీ చేసిన ఉత్తర్వుల కొనసాగింపుగా న్యాయ వ్యవస్థలో పారదర్శకతను పెంపొందిం చే చర్యల్లో భాగంగా తీర్పుల ప్రకటన, వాటి అప్‌లోడ్ తేదీల వివరాలతో కూ డిన నివేదికలను అన్ని హై కోర్టుల నుండి సుప్రీం కోర్టు కోరుతూ అందుకు సం బంధించిన అన్ని హై కోర్టుల రిజిస్ట్రారు జనరల్స్‌ను జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటేశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఆదేశిస్తూ జనవరి 31, 2025 సం వత్సరం కంటే ముందు రిజర్వు చేయబడిన తీర్పులు, సంబంధిత వివరాలు కూడా అందజేయాలనిన్నీ ఇప్పటికే హై కోర్టులను భారత న్యాయ స్థానం కోరిం ది. ఓ వ్యాజ్యానికి సంబంధించి అలహాబాద్ హై కోర్టు జూలై 2024 లో తీర్పు ను రిజర్వ్ చేసిందని, ఈ విషయాన్ని ధర్మాసనం దృష్టికి పిటీషనరు తీసు కెళ్ళగా స్పందించిన ధర్మాసనం తాము ఇప్పటికే ఈ విషయమై అన్ని హై కోర్టు లను ఆదేశించడం జరిగిందని, రిజర్వ్ తీర్పుల అంశానికి సంబంధించి ప్రత్యేక పిటీషన్ దాఖలు చేయనవసరము లేదనిన్నీ కూడా పేర్కొనింది. ప్రస్తుత కేసును ఇతర అంశాలతో అనుసంధానం చేస్తూ ధర్మాసనం తీర్పుల ప్రకటనకు సంబం ధించి హై కోర్టుల నుండి మరింత సమాచారాన్ని కోరుతూ ప్రస్తుత విషయాన్ని పరిశీలించి తగిన పరిష్కార చర్యలు తీసుకోవాలని అలహాబాద్ హై కోర్టు న్యా యమూర్తిని కోరుతూ తీర్పుల ప్రకటన, వాటి అప్‌లోడ్‌పై నివేదిక కూడా ఇవ్వాలని తీర్పును వెలువరిస్తూ ఆదేశాలను జారీ చేసింది. (మెజర్స్ మరియాన్ బయోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ ఎదిరి హై కోర్ట్ ఆఫ్ జుడికేచర్ అట్ అలహాబాద్ డబ్ల్యుపి (సి) నెం.490/2025)

## మహిళలు ఆత్మవిశ్వాసంతో సాగితే
# ఏరంగంలో అయినా విజయవంతం

ఐఆర్ఎస్ అధికారిణి కెఎస్.కీర్తిరెడ్డి



మహిళా సదస్సును ప్రారంభిస్తున్న ఐఆర్ఎస్ అధికారిణి కీర్తిరెడ్డి

రాజంపేట, జూలై 26 ప్రభాతవార్త

మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే ఏ రంగంలో అయినా విజ యం సాధించవచ్చని ఐఆర్ఎస్ అధికారిణి కె.ఎస్. కీర్తి రెడ్డి పేర్కొన్నారు. దృఢ సంకల్పమే విజయానికి మార్గం అన్నారు. శనివారం స్థానిక అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో "ద పవర్ వి తిన్ ఇన్స్పైరింగ్ యంగ్ ఉమెన్ ఫర్ గ్రేటర్ గోల్స్" అనే ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమె మాట్లా డుతూ ప్రతి మహిళకు ఒక లక్ష్యం ఉండాలన్నారు. క్రమశిక్షణ, దృఢ సం కల్పం, అంకితభావం వంటి లక్షణాలను అలవర్చుకోవడం వలన మహిళలు త మ లక్ష్యాన్ని చేరుకో గలరన్నారు. స్త్రీలో ఉన్న అంతర్యామి శక్తిని గుర్తించడం విజయానికి తొలి మెట్టు అని అభిప్రాయపడ్డారు. నిన్ను నువ్వు నమ్ముకో ప్రపం చం నిన్ను గుర్తించకుండా ఉండదు అని విద్యార్థినులకు సూచించారు. విశ్వవి ద్యాలయ ఉపకులపతి డాక్టర్ ఈ. సాయిబాబా రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు దోహ దపడతాయని అన్నారు. ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ స్వర్ణలతా మా ట్లాడుతూ విద్య, క్రమశిక్షణతోనే మహిళలు సమాజంలో మార్పును తీసుకురా గలరన్నారు. సాంకేతిక రంగాల్లో మహిళలు మరింత ముందుకు రావాలని ఆ మె ఆకాంక్షించారు. ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఇన్చార్జ్ డాక్టర్ వి. మోనిశ్వరి మాట్లాడుతూ అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో భవిష్యత్తులో మరిన్ని కార్య క్రమాల ద్వారా మహిళా విద్యార్థులకు నైతిక బలాన్ని అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డీజే సమతా నాయుడు, డిపార్ట్మెంట్ హెచ్వోడీలు, ఫ్యాకల్టీ, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రావణ శనివార వేడుకలు



గాలివీడు, జులై 26(ప్రభాతవార్త):

మండల కేంద్రం పెద్దూరు బ్రాహ్మణవీధి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రావణ శనివారం సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు రంగనాయకులు ఆధ్వ ర్యంలో స్వామి వారి మూలవిరాట్‌మూర్తికి తెల్లవా రుజామునే అభిషేకం నిర్వహించి ప్రత్యేక అలం కరణలు, విశేష పూజలు నిర్వహించారు. భక్తులు శ్రీవారి దివ్య మంగళ స్వరూపాన్ని దర్శించుకోవ డానికి అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయా నికి విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ సభ్యులు అన్నప్రసాదాలను ఏర్పాటు చేశారు.

## శ్రీ లక్ష్మి నరసింహస్వామికి శ్రావణ శనివారం పూజలు



మదనపల్లె, జులై 26 ప్రభాతవార్త :

పట్టణ సమీపంలోని అనపగుట్ట శ్రీ వారినగర్‌లో వెలసియున్న శ్రీ అభ య లక్ష్మీ నరసింహస్వామి ఆలయం లో శ్రావణ శనివారం పూజలు వైభ వంగా జరిగాయి. స్వస్థిశ్రీ విశ్వావ సునామ సంవత్సర శ్రావణ శుద్ధ వి దియ తొలి శ్రావణ శనివారం సం దర్భంగా శ్రీ అభయ లక్ష్మీ నరసింహ స్వామికి, అమ్మవారికి విశేష అలంకర ణ చేసి పూజలు నిర్వహించారు. ఆల య నిర్వాహకులు, ప్రధాన అర్చకులు రమేష్‌స్వామి, ఛైర్మెన్ దయ్యాల మల్‌రెడ్డిల ఆధ్వర్యంలో శ్రావణ శని వారం పూజలు ఘనంగా జరిగాయి. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వా మివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఉదయం, రాత్రి వేళల్లో భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకొన్నారు. అదే విధంగా శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రావణ శనివారం పూజలు వైభవంగా జరిగాయి. గోవర్ధనగిరి కొండపైన శ్రీక్రిష్ణ ఆలయంలో శ్రావణ శనివారం పూ జలు ఘనంగా జరిగాయి. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు చేశారు.

## మానవ జీవితంలో ముఖ్యమైనది రక్త గ్రూప్ నిర్ధారణ

పులివెందుల,జూలై 26, ప్రభాత వార్త:

మానవ జీవితంలో రక్తగ్రూప్ నిర్ధారణ అతి ముఖ్యమైనది అని కళాశాల ఇన్ ఛార్జ్ ప్రిన్సిపల్ గణేష్ పేర్కొన్నారు. పులివెందుల పట్టణం లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి మరి యు ఎన్ఎస్ఎస్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన రక్తగ్రూప్ నిర్ధారణ కార్యక్రమాన్ని కళాశాల ఇన్ ఛార్జ్ ప్రిన్సిపల్ గణేష్, స్నే హిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు లుప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏదైనా ప్రమాదంలో గాని, అత్యవసర శస్త్రచికిత్స, ప్రసవం లాంటి సమయాలలో రక్తదానం చేసేందుకు సిద్ధం గా ఉండాలన్న లేదా ఏదైనా ప్రమాదాలలో అత్యవసరం లో రక్తం అవసరం అ యినా ముందుగా రక్త గ్రూప్ తెలిసి ఉంటే ఆయా సమయాలలో ఉపయోగ పడుతుంది అని కావున ప్రతి ఒక్కరు రక్త గ్రూప్ నిర్ధారణ చేయించుకుని వీలై నంత వరకు ఏ సమయంలో అయినా సరే రక్తదానం చేసేందుకు సిద్ధం గా ఉండాలని ఆయన విద్యార్థులకు సూచించారు. రక్త గ్రూప్ నిర్ధారణ పరీక్షలు చేసిన వారు నగరిగుట్ట పట్టణ ప్రాథమిక వైద్యాశాల,కోవరంగుంట పల్లి ప్రాథ మిక వైద్యాశాల రామతులశమ్మ ఆసుపత్రి, బాలు క్లీనికల్ ల్యాబ్ ల ల్యాబ్ టెక్నీ షియన్ లు సురేష్, శ్రావణి, జాన్, బలరాం, నరేష్ లు దాదాపు 360 మందికి రక్త గ్రూప్ నిర్ధారణ పరీక్షలు చేసి వారి వారి రక్తం గ్రూప్ వివరాలు తెలియ జేశారు. ఈ కార్యక్రమం లో ఎన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ నాగేంద్రమ్మ, అనిత అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.




విద్యార్థులకు రక్త పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

## ఘనంగా కావిళ్ల పండగ

రామసముద్రం జులై 26 ప్రభాతవార్త



మండలంలో ని మేజర్ గ్రామ పంచాయతీ చెంబకూరులో శనివా రం భక్తిశ్రద్ధలతో కావిళ్ల పండగ వైభవంగా ని ర్వహించారు. కావళ్లు స మర్పించే భక్తులు ఉప వాస దీక్షతో ఉదయమే బావి (కొలను)దగ్గరకి కేరళ డ్రమ్స్ వాయిద్యాలతో వెళ్లి వేద మంత్రాలతో శ్రీ సుబ్రహ్మణ్య స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి పసుపు వస్త్రాలు ధరించి కావిళ్లను పూజించి కేరళ వాయిద్యాలనడుమ హరోం హర హరోంహర వేల్ మురుగన్ అంటూ స్వామి వారిని దీక్షించి గ్రామాల నుంచి త మిళనాడులోని తిరుత్తని కి బయలుదేరి వెళ్లి అక్కడ ముడుపులు చెల్లిస్తారు. కావళ్లిలతో హరోంహర, హరోంహర అంటూ గ్రామోత్సవం నిర్వహించారు. ఈ వేడుకను చూసేందుకు బంధుమిత్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గోమాతలకు నిలయం కనికలమ్మ గోశాల.

400 పశువులకు ఆనంద నిలయం... ..



తంబళ్లపల్లె జూలై 26 ప్రభాతవార్త ః

నేటి ఆధునిక యుగం లో దేశీయ పశువుల జా డలేని ఈ ప్రాంతంలో సు మారు 400కు పైగా దేశీ య గోమాతల సంరక్షణ తో జిల్లాకే ఆదర్శంగా ని లిచిన కనికలమ్మ గోశాల వ్యవస్థాపకుడు ఎల్ జ య రామన్ భౌతికంగా లేకపోయినా ఆయన కుమారుడు మణికంఠన్ శివ గోశాల నిర్వహిస్తూ అంద రికీ ఆదర్శప్రాయుడయ్యాడు. తమిళనాడుకు చెందిన ఎల్ జయరామన్ ఉద్యో గరీత్యా హైదరాబాదులో స్థిరపడి తన తల్లిదండ్రుల స్ఫూర్తితో గో సంరక్షణ పై దృష్టి సారించి 2016 లో తంబళ్లపల్లె మండలం మర్రిమాకులపల్లి కు సమీపం లోని కనికలమ్మ అక్కదేవతల వద్ద మొదటిగా నాలుగు పశువులు మూడు ఎక రాల భూమితో గోశాల ప్రారంభించాడు. నాటి నుండి దేశీయ పశువులు ఎక్కడ ఉన్నా కొని సంరక్షించి పరోక్షంగా పలువురికి జీవనోపాధి కల్పించాడు. నేడు నాలుగు పశువుల స్థానే దినదినాభివృద్ధి చెంది 400కు పైగా పశువులతో గో శాల కళకళలాడుతోంది. నేడు సుమారు 70 ఎకరాలు గోవుల గ్రాసం కోసమే కొని బోర్లు వేసి గడ్డి సాగు చేపట్టాడు. ఈ గోశాలలో ఒంగోలు, నెల్లూరు, పుం గనూరు, హోలీ ఫుర్, ఇతర రాష్ట్రాల పశుజాతి గోవుల సంరక్షణ జరుగు తోంది. గోశాల భూములలో సేంద్రియ వ్యవసాయం, వేరుశనగ, సజ్జ, జొన్న, మొక్కజొన్న, కొర్ర పంటలకు జీవామృతం, ఖనిజామృతం, పశువుల పేడ, మూత్రంతో పంటలు పండించి ఆదర్శంగా నిలిచారు. దురదృష్టవశాత్తు గో సేవకుడు ఎల్ జయ రామన్ 20 21 లో మృతి చెందినా ఆయన కుమారుడు మణికంఠన్ శివ తండ్రి స్ఫూర్తితో గోశాల నిర్వహణ లో తండ్రికి తగ్గ తన యుడుగా ఆదర్శంగా నిలిచాడు. నాడు జయరామన్ కు నమ్మకస్తుడుగా రా మ్మూర్తి గోశాల నిర్వాహణలో మణికంఠ న్ కు వెన్నుముకగా నిలిచి గోశాలను జిల్లాలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్ది అండగా నిలిచాడు.

## కె ఎస్ ఆర్ ఎం ఇంజనీరింగ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం




కడప జులై 26 ప్రభాతవార్త

కె ఎస్ ఆర్ ఎం ఇంజనీరింగ్ కాలేజీలో 2000, 2004 మరి యు 1995,1999 సంవత్సరంలో ఇంజనీరింగ్ పట్టభద్రులైన పూర్వ విద్యార్థులు శనివారం అపూర్వ కలయికగా కలవడం జరి గింది. నగర శివారులోని కె ఎస్ ఆర్ ఎం ఇంజనీరింగ్ కాలేజీలో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని పురస్కరించుకొని కాలేజీ యాజ మాన్యం ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహించారు. వివిధ దేశాలలో ఎక్కడెక్కడో ఉద్యోగాలలో స్థిరపడి ఈ సమావేశానికి వచ్చి ఎన్నో మధురానుభూతులకు వేదికగా నిలిచిన పూర్వ విద్యా ర్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ పాత జ్ఞాప కాలను నెమరు వేసుకుంటూ అత్యంతం ఉల్లాసంగా, ఉత్సా హంగా ఎంతో సందడిగా ఈ అపూర్వ కలయిక జరిగింది.. ఈ సందర్భంగా బోలెడన్ని దావోద్వేగా దృశ్యాలు కనిపించడంతోపా టు ఎంతో మధురానుభూతులకు వేదికగా మారింది. ఉన్నత చ దువులు చదివి ఉద్యోగాల నిమిత్తం వారు వివిధ ప్రాంతాలకు వెళ్లి స్థిరపడి ఈ కార్యక్రమాన్ని ఎంతో ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది. తమకు విద్యాబోధన చేసిన గురువులకు సన్మానం చేసి దృశ్యాలవాలతో సన్మానం చేసి జ్ఞాపికలను అందజేశారు. ఉద యం నుంచి సాయంత్రం వరకు సాగిన ఈ కలయిక జీవితాంతం గుర్తుండిపోయేలా జరిగిందని పూర్వ విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని), కాలేజీ కరస్పాండెంట్ కందుల రాజేశ్వర మ్మ, ప్రిన్సిపల్ వి ఎస్ ఎస్ మూర్తి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టి ఎన్ ప్రసాద్, అల్యూమిని డీన్ ప్రొఫెసర్ ఎన్ అమర్నాథ్ రెడ్డి, కాలేజీ యాజమాన్యం, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



## గెవితిమ్మరాయ స్వామివారికి ప్రత్యేక పూజలు

రామసముద్రం జులై 26 ప్రభాతవార్త



మండలంలోని దిన్నిపల్లె గ్రామ సమీపంలోని మోరు కొండ లో వెలిసిన పవిత్ర పుణ్యక్షేత్రమైన గెవితిమ్మరా యస్వామి ఆలయంలో మొ దటి శనివారం ప్రత్యేక పూ జలు నిర్వహించారు. ఆల య ప్రధాన అర్చకులు కుల శేఖర్ బటర్, అనిల్ స్వామి ఉదయమే స్వామివారికి వేదమంత్రాలతో ఆలయ శుద్ధి చేసి స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి. ప్రత్యేకంగా పుష్పాలతో అలంకరణ చేసి భక్తుల దర్శనార్థం కల్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బంది కలగకుండా క్యూపద్ధతిని గెవన్న ఆలయ చైర్మన్ రఘుపతి ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామపెద్దలు ప్రజలు సహకారంతో ప్రత్యేకంగా క్యూలైన్లుఏర్పాట్లు చేశారు. స్వామిని దర్శించుకున్న భక్తులకు వైసీపీ స్టేట్ బిసి జనరల్ సెక్రటరీ కనగాని గెవన్న సర్పంచ్ రుక్మి ణమ్మ అన్న దానం నిర్వహించారు. ఎస్సై డి. రమేష్ బాబు పోలీస్ సిబ్బంది బందోబస్త్ నిర్వహించారు.

## వైభవంగా ప్రారంభమైన శ్రావణమాసం పూజా కార్యక్రమం




బద్వేలు, జూలై 26, ప్రభాతవార్త

బద్వేల్ నియోజకవర్గం గోపవరం మండలం వల్లేరవారి పల్లె గ్రామం లో వెలసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు శ్రావణమాసం మొదటి శనివారం ప్రారంభంతో వైభవంగా అభిషేకం పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. తదుపరి స్వామి అమ్మవారు తులసి ఆకుతో ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. తదుపరి ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ శుక్రవారం ఆగస్టు 1వ తేదీన స్వాతి నక్షత్రం స్వామి వారి జన్మ నక్షత్రం కావున స్వామి కి ప్రత్యేక అభిషేకం ఉంటుందనీ తెలిపారు. శ్రావణమాసంలో అత్యధికంగా పూజించడం వలన ధన ప్రాప్తి, ఋణ విముక్తి, కళ్యాణం, సంతానం ప్రాప్తి కలుగుతుందన్నారు. అలాగే శ్రావణమాసంలో విష్ణుదేవులకు అమ్మ వారిని చూసిన ఆనందంతో భక్తులు కోరిన కోరికలు తీరుస్తూ ఉంటారు. ఈ మాసంలో వివాహం, కానీ గృహప్రవేశాలు భూమి పూజలు ఇతర ఏ శుభకార్యాలు చేసుకున్న వారికి అత్యధిక శుభ ఫలితాలు ఉంటాయని, అలాగే విష్ణుదేవుడు, అమ్మవారిని పూజించడం వలన ప్రతి ఒక్కరికి ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని తెలియజేశారు, తదుపరి అన్నదాన కైంకర్యం నిర్వహించడం జరిగినది. అన్నదాన కార్యక్రమానికి సహకరించినవారు లక్ష్మీనరసింహస్వామి కుటుంబ సభ్యులు, ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు

వార్త

రిపోర్టర్స్ కావలెను

తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు
పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక
నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ
యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

కడప జిల్లా

పోరుమామిళ్ళ, జమ్మలమడుగు, చెన్నూరు,
కొండాపురం, ఎర్రగుంట్ల రూరల్, గోపవరం,
అట్లూరు, సికెదిన్నె, కడపక్రైమ్, చక్రాయపేట

అన్నమయ్య జిల్లా

వాయల్పాడు, రైల్వేకోడూరు, వీరబల్లి,
రాయచోటి, నందలూరు, కలకడ

ఇంటర్వ్యూ తేది : 31.07.2025
మీ పూర్తి బయోడేటాతో ఈ క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

వార్త కార్యాలయం, డోర్ నెం. 1-2237, హౌసింగ్ బోర్డు కాలని,
విశ్వేశ్వరయ్య సర్కిల్ దగ్గర, రైల్వేస్టేషన్ రోడ్డు, కడప.
సెల్ నెం. 9848787289, 8919566086